9.	మార్గంలో గల స్టాండులు, పోట్టలందు బస్సు రాకపోకలు తెలియపరుచు టైమ్‌టేబులు ప్రదర్శించబడు ఏర్పాట్లు	బస్సు స్టేషన్లు నిర్మించబడు ముఖ్య కూడలి ప్రాంతాలలో బస్‌ల రాకపోకలు తెలిపే బోర్డులు ఉంచబడును.
10.	ప్రయాణీకులతోపాటు సరుకులను కూడా తీసుకొనిపోవుటకు అనుమతించెదరా?	ప్రయాణీకులు వారి స్వంత లగేజీ కాకుండా వార్తాపత్రికల పార్సెల్లు మనుష్యుల వెంటరావటువంటి పార్సెల్లు పోస్టల్ మెయిల్ సంచులు అనుమతించబడును.

గమనిక: ఈ పథకం ఈ క్రింద తెలిపిన వాటికి వర్తించదు.
1. రాష్ట్ర రవాణా యూజమాన్య సంస్థలకు.
2. టౌన్ సర్వీసు రూట్లకు సంబంధించి ప్రస్తుతం స్టేజ్ క్యారేజ్ పర్మిట్లు గల్గియున్నవారికి,
3. ప్రతిపాదించబడిన మార్గంలో 8 కి.మీ.లకు మించకుండా దాటిపోవునట్టి టౌన్ సర్వీసు రూట్లకు సంబంధించి భవిష్యత్‌లో స్టేజ్ క్యారేజ్ పర్మిట్లు పొందినవారికి.
4. ప్రకటించబడిన మార్గాన్ని దాటిపోయే అంతర్ రాష్ట్రమార్గాలకు సంబంధించి ప్రస్తుతం స్టేజ్ క్యారేజ్ పర్మిట్లు పొందినవారికి.
5. దేవస్థానాలచే నిర్వహించబడే సర్వీసులకు.

(ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఉత్తర్వుతో మరియు వారి పేర్న)
లాల్ రోశమ్,
జాయింట్ సెక్రటరీ టు గవర్నమెంట్.

DIPR No. 242/Ad 1/C2/90

పెట్రోల్ ధరల తగ్గుదల

లండన్, జూలై 4: 1986 లో పెట్రోల్ ధర పడిపోయినప్పటి నుండి 'ఒపెక్' దేశాలు సంక్షోభంలో పడ్డాయి. గత జనవరి నుండి పెట్రోల్‌కు డిమాండ్ విషయంలో మాంద్యము ఏర్పడి పీపాధర 21 డాలర్ల నుండి 14 డాలర్లకు పడిపోయింది. ఇందుకు పెట్రోలియం ఎగుమతి దేశాలసంస్థ (ఒపెక్) సభ్యదేశాలు తమకు నిర్ణయించిన ఉత్పత్తి కోటాలను ఉల్లంఘించి ఎక్కువ పెట్రోలు ఉత్పత్తి చేయడమే కారణమని తెలుస్తోంది. ఈ నెల 25 న జెనీవాలో 'ఒపెక్' దేశాల మంత్రుల సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో పెట్రోలు ధరలు పెంచే అవకాశముందని భావించబడుతోంది. తనకు మంజూరు చేసిన దానికంటే ఎక్కువ పెట్రోలును అమ్మేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ గత ఏడాది, పట్టుబట్టింది. కువైట్ కూడా యిలాగే చేయడంతో తక్కిన సభ్యదేశాలు కూడా తమకు నిర్ణయించిన కోటాలను ఉల్లంఘించాయి.

అప్పుల పరిమితిని రు. 3 వేల నుండి 5 వేలకు, ఇంటితనఖా అప్పుల పరిమితిని రు. 10 వేల నుండి రు. 15 వేలకు పెంచామని, ఇంటి అప్పులపై స్టాంప్ ఫీజు, రిజిస్ట్రేషను, ఇ.సి. ఫీజులు రద్దు చేశామని ఆయన తెలిపారు.

అప్పుల బకాయిలపై వసూలుచేసే అసలుపై వడ్డీరేటును 3 శాతం నుండి 2 శాతానికి తగ్గించామని, బంగారం నగలపై ఇచ్చే అప్పులపై వడ్డీని 17 శాతం నుండి 16 వర్ల శాతానికి తగ్గించామని ఆయన తెలిపారు. డిపాజిట్లపై ఇతర బ్యాంకులకంటే తమ బ్యాంక్ ఒక శాతం వడ్డీని అధికంగా ఇస్తున్నట్లు తెలిపారు.

'రిలయన్స్ కాపిటల్' చే కేటాయింపులు ఖరారు

హైదరాబాద్, జూలై 4: రిలయన్స్ కాపిటల్ అండ్ వైనాన్స్ ట్రస్టు లిమిటెడ్ పబ్లిక్ ఇన్యూ నిమిత్తం కేటాయింపుల ప్రాతిపదికను ఖరారు చేసింది. రు. 100 కోట్లు పైగా వసూలవడం దేశంలో వైనాన్సు కంపెనీల చరిత్రలోనే ఎన్నడూ ఎరుగనిది.

వాటాదారులకు 100 వాటాలు మించిన విధంగా "డ్రా" పద్ధతి ద్వారా కేటాయింపు చేసింది. ఫలితంగా ఇప్పుడు 150 వేల

సైన్స్-సైన్స్

రెండుతలల సీతాకోక చిలుక!

చాలమంది రెండుతలల వింత వింత జంతువుల గురించి విని ఉంటారు. ముఖ్యంగా రెండుతలల పాముల గురించి కథలు కథలుగా చెప్పుకుని ఉంటారు. మన పురాణాలలోని ఆదిశేషుడికి ఏడు తలలు. వెయ్యి పడగల నాగుల గురించి కూడా కథలు ఉన్నాయి. ఇవన్నీ అతిశయోక్తులు కావు కొన్ని నిజం కాకపోలేదు. రెండు, మూడు తలల మనుషులు, పశువులు, పాములు ఉండవచ్చు. ఇది విపరీతమే కాని విచిత్రమేమీకాదు. జన్యువుల లోపాలవల్ల ఏర్పడే వికృత స్వరూపాలే ఇవన్నీ. ప్రకృత సిద్ధమైనవికావు. కాబట్టి ఇలాంటి జీవులు ఎంతోకాలం బతకలేవు. డార్విన్ నిర్వచనం ప్రకారం ఇవి మనుగడను విజయవంతంగా గడపగలిగే సార్థక జీవులుకావు. అయితే రెండు తలలు ప్రకృతిసిద్ధంగా కలసిఉండి విజయవంతంగా మనుగడ సాధిస్తున్న జీవులులేవా అంటే లేవని సమాధానం చెప్పలేము.

రెండుతలలతో పోయిగా బతుకుతున్న సీతాకోకచిలుక గురించి ఎంతో మందికి తెలిసి ఉండదు. ఈ రెండు తలల సీతాకోక చిలుకను "సిల్వర్ గ్రే సిల్వర్ లైన్" అని పిలుస్తారు. ఇది ఆఫ్రికా అంతటా ఉంది. జపాన్‌లో కూడా తారసపడుతుంది. ఫిలిప్పైన్స్‌లో ఉల్లాసంగా విహరిస్తుంది. మన హిమాలయాలలో అనందాల కేరింతలు కొడుతుంది. మన దక్షిణాది వారు ఈ సీతాకోక చిలుకనుచూచే అవకాశం తక్కువ. ఎందుకంటే ఈ సీతాకోక చిలుకలు పూర్తిగా హిమనగాల మీదనే సంచరిస్తూ ఉంటాయి.

దీనికి రెండు తలల ఉండడమే విశేషమైతే దీని జీవిత చరిత్ర ఇంకా విశేషంగా ఉంటుంది. ఇది రెండుతలలతోనూ మకరందాన్ని పీల్చగలదు. రెండ చోట్ల నుంచో చూడగలదు. గమ్మత్తుగా ఎగర గలదుకూడా. ఈ సీతాకోక చిలుకల గురించి కీటక శాస్త్ర నిపుణులు తెలుసుకోవలసింది ఇంకా ఎంతో ఉంది.

సిల్వర్ గ్రే సిల్వర్ లైన్ అందంగా ఉంటుంది. ఆడ చిలుక గుడ్లు పెట్టడంతో బాధ్యతను వదలి వేస్తుంది. అయితే ఈ గుడ్లను మాత్రం క్రెమ్టోగాస్టర్ అనే జాతికి చెందిన చీమలు ఉన్నచోటనే ఈ సీతాకోక చిలుక పెడుతుంది. ఈ చీమలు ఉన్నచోటికి ఈ గుడ్లను తినే జీవులురావు. పోతే ఈగుడ్ల దోరికి ఈ చీమలు అనలు వెళ్లవు. వాటికి రక్షగా ఉంటాయి అంటే.

గుడ్లు చితికి గొంగళిపురుగులు బయటికి వస్తాయి. ఇవి ఆకు అడుగున దాగి ఉంటాయి. పక్షులకు, తొండలకు, బల్లులకు, ఉడతలకు కనిపించవు. పైగా ఆకురంగులో, కలసి ఉంటాయి. ఈ కారణాలవల్ల ఈ గొంగళి పురుగులు క్షేమంగా ఉంటాయి. పోతే ఇవి కోశస్థ దశను చేరుకునే సమయంలో తియ్యటి ద్రవాలను స్రవింపజేస్తాయి. ఈ ద్రవాన్ని ఇంతకాలంగా వీటికి రక్షణగా ఉన్న చీమలు సేవిస్తాయి.

వ్యూహాదశలో కొంతకాలం ఉన్నాక కోశాన్ని చీల్చుకుని అందమైన సీతాకోకచిలుక వెలువడి అంతకంటే అందంగా ఎగురుకుంటూ పోతుంది. రెండు తలలతో మాడ ముచ్చటగా ఉండి ఆహార అన్వేషణలో పడుతుంది. ఆపై జతకట్టడానికి పడుచు కడుతుంది.

ఈవిధంగా "సిల్వర్ గ్రే సిల్వర్ లైన్" సీతాకోక చిలుక కథ చిత్రంగా ఉండడం మనకు విస్మయాన్ని మాత్రమే కలిగించడం లేదు, ప్రకృతి శక్తిని గురించి కూడా తెలియ జేస్తోంది. పరస్పర సహకార జీవనం వెనక ఎంత ఆనందముందో తెలుపుతోంది. క్రిమికీటకాదులలోనే ఇంత నేర్పు ఉండగా తెలివి తేటలు, బుద్ధి కుశలతా ఉన్న మనుషులలో ఇంకెంత నేర్పుముండాలి?

మరి మనం ఎలా జీవిస్తున్నాము?!

- డాక్టర్ బాబు

అస్సాం ఒప్పందంలో అసలు రహస్యం!

గౌహతి, జూలై 4:

అస్సాం ఒప్పందంపై సంతకాలు చేయడంలోని అసలు రహస్యాన్ని అస్సాం గణపరిషత్ బయట పెట్టింది. "ఆ ఒప్పందం లోపభూయిష్టంగా వుందని తెలిసే కూడా మేము సంతకాలు చేశాం. కాంగ్రెస్‌ను అధికారం నుండి దింపివేయడానికే ఆ సంతకాలు పెట్టాం. తరువాత సరైన చర్యలు తీసుకోవాలని భావించాం" అన్నారు రాష్ట్ర శాసన సభ స్పీకర్ శ్రీ పులకేశ్ బారువా!

ఈ ఒప్పందం అమలులో గతకాంగ్రెస్ ప్రభుత్వం ఆటంకాలు కల్పిస్తోందని అప్పట్లో అడిపోసుకున్న గణపరిషత్ అసలు ఉద్దేశం యిదన్నమాట. అస్సాం గణ పరిషత్‌కు చెందిన ఒక సీనియర్ నాయకుడు ఇలాటి పరమ రహస్యాన్ని వెల్లడించడం యిదే తొలిసారి.

ఇటీవల కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు,మాజీప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ అస్సాం పర్యటనతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అస్సాం ఒప్పందంపై సంతకాలు చేయడంతోనే అస్సాంలో విదేశీయుల సమస్య పరిష్కారమైయిందని ఆయన తన ప్రసంగాల్లో ఒక పిడుగుపడేశారు. దానితో ఆయన వాదాన్ని ఖండిస్తూ స్థానిక పత్రికలలో ప్రభుత్వం అడ్వర్ టైజ్ మెంట్ల రూపంలో ప్రకటనలు ఇచ్చింది.

అస్సాం ఒప్పందం కారణంగా అఖిల అస్సాం విద్యార్థిసంఘ నాయకులకు అధికారం దక్కిందే తప్ప యీ ఆరేళ్లలో అస్సాం ప్రజలకు ఒరిగిందేమీలేదని శ్రీ బారువా అన్నారు. "అఖిల అస్సాం విద్యార్థి సంఘంలో అస్సాం ఉద్యమాన్ని నడిపిన అగ్రశేణి నాయకులు అందరూ పదవులు సంపాదించుకొని, విలాసవంతమైన జీవనాన్ని గడుపుతుండగా వేలాది మంది యువకులు నిరుద్యోగులుగానే మిగిలిపోయారు. వారిలోని అసంతృప్తే వారిని ఆయుధధారణకు పురికొల్పింది" అని శ్రీ బారువా వెల్లడించారు. జూన్ 27న అస్సాం గణ పరిషత్ నిర్వహించిన బంద్‌ను కూడా ఆయన విమర్శించారు. ప్రజలు బంద్ పాటించినంతమాత్రాన వారు ఆయన దుయ్యబట్టారు. అయితే అస్సాం ప్రజలకు ఆ ఒప్పందం మేలు చేస్తుంది. కనుక దానిని రద్దు చేయరాదని ఆయన దానిపై సంతకాలు చేసిన వారికి విజ్ఞప్తి చేశారు. "ఆ ఒప్పందాన్ని పూర్తిగా అమలు చేయడానికి మనం ప్రయత్నించాలి" అంటూ పరిషత్ ప్రభుత్వాన్ని శ్రీ సైకియా మరింత ఇరుకున పడేశారు. 1985 ఆగస్టు 15న అస్సాం ఒప్పందం కుదిసిన తర్వాత తాను చేసిన ప్రకటనను ఆయన గుర్తు చేశారు. అస్సాం ఉద్యమ నాయకులు 1951 సంవత్సరాన్ని విదేశీయుల గుర్తింపు రేఖగా నిర్ణయించాలని కోరగా కాంగ్రెస్ 1971 సంవత్సరాన్ని రేఖగా నిర్ణయించాలని ప్రతిపాదించిందని, అదే ఒప్పందంలో వుందని ఆయన అన్నారు. అందువల్ల 1971 దాకా అస్సాంలో ప్రవేశించిన వారందరికి పౌరసత్వం లభించిందని ఆయన వివరించారు. "ఇంకా ఎవరైనా విదేశీయులు ఓటర్ల లిస్టులో వుంటే దానికి అస్సాం గణపరిషత్ ప్రభుత్వమే బాధ్యతవహించాలి విదేశీయుల అరెస్టుకు చట్టాలు ఆటంకంగా వున్నాయని వారంటున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోలేదు. పైగా పరిషత్ ప్రతినిధి కేంద్రంలో న్యాయ శాఖ మంత్రిగా వున్నారు. ఆటంకంగా ఉన్న చట్టాలను తొలగించకోవడంలో వారికి అడ్డేముంది?" అని కూడా సైకియా ప్రశ్నించారు. ఇప్పటికీ అస్సాం ఒప్పందం అమలుకు అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

బిజూ పై ఆరోపణలు

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజూపట్నాయక్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు మాజీ ముఖ్యమంత్రి శ్రీ జె.బి. పట్నాయక్ నాయకత్వంలో కాంగ్రెస్ పనిచేస్తోందని ఆరోపించారు. దీని ప్రకారం రెవెన్యూ శాఖ బదిలీ చేయాల్సి వుందని, కాని ఈ వ్యవహారాన్ని కప్పిపెట్టాలని శ్రీ బిజూ ప్రయత్నిస్తున్నారని శ్రీ జె.బి. ప్రధానికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

ఈ పని చేయాల్సిన ఇన్‌కంటాక్స్ న్యాయవాదిని రాష్ట్ర అడ్వకేట్ జనరల్ స్థాయికి తెచ్చారని ఆయన ఆరోపించారు. కేసులను అప్పీలేట్ ట్రిబ్యునల్‌కు పంపించాలని ఆర్థిక శాఖను ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కళింగ ట్యూబులు కంపెనీలో ముఖ్యమంత్రికి ఉన్న బినామీ, అక్రమ లావాదేవీలపై సి.బి.ఐ. చేత దర్యాప్తు చేయించాలని మాజీ ముఖ్యమంత్రి ప్రధానిని కోరారు.

శ్రీ జె.బి. పట్నాయక్, ఆయన సహచరుల ప్రచారంవల్ల ముఖ్యమంత్రి పదవికి ముప్పు రాదని, ఆయన గట్టిగా ప్రయత్నిస్తే ఈ ఆరోపణల నుండి బయటపడగలరని పరిశీలకులు భావిస్తున్నారు.

విశాలభారతం

'కొంకణ్ రైల్వే కార్పొరేషన్' ఏర్పాటుకు ఆమోదం

మద్రాసు, జూలై 4:

కొంకణ్ రైల్వే కార్పొరేషన్ ఏర్పాటుకు కేంద్రమంత్రివర్గం ఆదివారం ఆమోదం తెలిపింది.

బొంబాయి నుండి మంగుళూరు వరకు 843 కిలోమీటర్ల పొడవుగల రైల్వేమార్గాన్ని వేయటానికి ఈ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేశారు. 12 వందల కోట్ల రూపాయల ఖర్చుతో నాలుగుసంవత్సరాలలోపు ఈ భారీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో ఈ కార్పొరేషన్ ఏర్పాటయింది.

ఈ పథకానికి ప్రారంభపెట్టుబడి రు.250 కోట్లుగా అంచనా వేశారని కేంద్ర రైల్వేశాఖ మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ తెలిపారు. సోమవారం ఇక్కడ పత్రికాప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, 51 శాతం పెట్టుబడిని కేంద్రప్రభుత్వం భరిస్తుందని, మహారాష్ట్ర, కర్నాటక, గోవా, కేరళ రాష్ట్రాలు వరుసగా 22, 15, 6, 6శాతాన్ని జమచేస్తాయని ఆయన తెలిపారు.

మిగతా పెట్టుబడిని తొమ్మిది శాతం పన్ను మినహాయింపు బాండ్లద్వారా సేకరిస్తారని ఆయన చెప్పారు.

గత కొన్నిరోజులక్రితం రైల్వేబోర్డు ఇంజనీరింగు సభ్యులుగా పదవీవిరమణ చేసిన శ్రీ ఇ.శ్రీధరన్ ఈ కార్పొరేషన్‌కు చైర్మన్‌గా ఉంటారని శ్రీ ఫెర్నాండెజ్ చెప్పారు.

ముగ్గురు కార్యనిర్వాహక డైరెక్టర్లు, రైల్వేబోర్డు మండి ఇద్దరు సభ్యులు ఈ కార్పొరేషన్‌లో ఉంటారు. మంగుళూరు, ఉడిపి, కర్వార్, మర్గావ్, రత్నగిరి, కుడల్, రోహాలోసవో పన్నెండు చోట్ల పని ప్రారంభంకాగలదని ఆయన చెప్పారు.

బొంబాయి కేంద్రంగా ఈ పనిని పర్యవేక్షిస్తారని, కార్పొరేషన్ కార్యాలయం మాత్రం ఢిల్లీలోనే ఉంటుందని శ్రీ ఫెర్నాండెజ్ చెప్పారు.

చర్చలపై 'బోడో' అసంతృప్తి

న్యూఢిల్లీ, జూలై 4: బోడో సమస్య పరిష్కారానికి గాను ఇక్కడ ఆరవ, విడత త్రైపాక్షిక చర్చలు జరిగాయి. ఈ చర్చలపట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ సంతృప్తిని వ్యక్తం చేయగా అఖిల బోడో విద్యార్థి సంఘం మాత్రం అసంతృప్తిని వ్యక్తం చేసింది. కార్మికమంత్రి శ్రీ రాంవిలాస్ పాశ్వాన్ కేంద్ర ప్రతినిధిగా చర్చలలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి శ్రీ ప్రఫుల్లకుమార్ మహంత చర్చలపట్ల సంతృప్తిని ప్రకటించారు.

అయితే చర్చలలో పాల్గొన్న బోడో విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ విశ్వమూర్తి చర్చల అనంతరం మాట్లాడుతూ, తమ అనేకయిన సమస్య బోడో గిరిజనులకు ప్రత్యేక రాష్ట్రం అని అది ఇంకా అపరిష్కృతంగానే ఉండిపోయిందని అన్నారు. అయితే ఆగస్టు 3న జరగనున్న ఏడవ విడత చర్చలలో పాల్గొనడానికి ఆయన తమ సమ్మతి తెలిపారు.

బోడోలు ఒక ప్రత్యేక రాష్ట్రంలో నివశించాలని అనుకుంటున్నారని, ఈ కోరిక నెరవేరకపోతే అసలు బోడోల సమస్యకు పరిష్కారం అనేది లేదని శ్రీ విశ్వమూర్తి తెలిపారు.

తరువాత జరగనున్న కమిటీ సమావేశంలో ఈ సమస్యపై వరయిన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

తమ చర్చల చక్కని వాతావరణంలో జరిగాయని కేంద్రమంత్రి శ్రీ రాంవిలాస్ పాశ్వాన్ తెలిపారు. బోడో సమస్య పరిష్కారానికి అందరూ చిత్తశుద్ధితో పనిచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

బోడో సమస్యా పరిష్కారం కోసం ఏర్పాటయిన ఉపసంఘంలో కేంద్ర ప్రతినిధులు, అస్సాం ప్రభుత్వ, బోడో వర్గాలకు చెందిన సభ్యులు సమావేశమై బోడోల వివిధ ఆర్థిక సాంఘిక నైతిక సమస్యలపై ఒక నివేదిక తయారు చేయడం జరుగుతుందని తెలియవచ్చింది.

బోడో విద్యార్థి సంఘం ప్రత్యేక గిరిజన రాష్ట్రం కోసం డిమాండ్ చేస్తోందని మంత్రి శ్రీ పాశ్వాన్ తెలిపారు.

బోడో నాయకుల సహకారంతో ప్రభుత్వం ఒక చక్కని పరిష్కారాన్ని కనుగొనగలదనే విశ్వాసం తనకు ఉందని శ్రీ పాశ్వాన్ అన్నారు.

హోంశాఖ సహాయ మంత్రి శ్రీ సుభోద్ కాంత్ సహాయ్, కూడా శ్రీ పశ్వాన్‌తోపాటు చర్చలలో పాల్గొన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీ పి.ఎస్. కృష్ణన్ సంయుక్త కార్యదర్శి శ్రీ శంకర్, శ్రీ పశ్వన్‌కి సహాయంగా పనిచేశారు.

అస్సాం ముఖ్యమంత్రితనహోంమంత్రి శ్రీ భృగుకుమార్ పూకాన్, న్యాయ మంత్రి శ్రీ సురేంద్రనాథ్ మేధి, ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్.ఎన్. దాస్ తదితర అధికారులతో కలిసి చర్చలలో పాల్గొన్నారు.

'మహాభారత్' స్థానంలో 'పరమ్‌వీర్ చక్ర' ప్రసారం

బొంబాయి, జూలై 4:

బి.ఆర్. చోప్రా నిర్మించిన సుప్రసిద్ధ సీరియల్ 'మహాభారత్' స్థానంలో దర్శక, నిర్మాత చేతన్ ఆనంద్ నిర్మించిన 'పరమ్‌వీర్ చక్ర' టెలి సీరియల్‌ను ప్రసారం చేస్తారు. 'మహాభారత్' సీరియల్ ఈనెల 8వ [illegible] ముగుస్తుంది. ఆ[illegible] గంటలకు ప్రసారమయ్యే [illegible] స్థానంలో 'పరమ్‌వీర్ చక్ర'ను [illegible] చేస్తారు.

పరమ్‌వీర్ చక్ర [illegible] పొందిన రక్షక సిబ్బంది జీవిత[illegible] త్రలపై ఆధారపడిన ఈ సీరియల్ [illegible] దూరదర్శన్‌లో వారానికి [illegible] సాటు ప్రసారం చేస్తారు.

సీరియల్‌లో ఫరూక్ షేక్, నసీరుద్దీన్ షా, పునీత్ ఇస్సార్ నటిస్తారు.

వియ్యాల వారి హత్య

ఉజ్జయిన్, జూలై 4: కూతురు తమకు ఇష్టంలేని వివాహం చేసుకుందన్న కక్షతో ఆమె అత్తింటివారిని అతి దారుణంగా హత్య చేసిన ఉదంతం ఇక్కడ తెలియవచ్చింది. ఇక్కడకు 35 కి.మీ. దూరంలోని నుమేర్ ఖేదా గ్రామంలో ఈ సాయుధ దుండగులు ఆదివారం ఉదయం ఒక కాంగ్రెస్(ఐ) నాయకుని ఇంట్లో చొరబడి అయనను, ఆయన కుటుంబానికి చెందిన ఆర్గురు సభ్యులను కాల్చి చంపారు.

కారులో వచ్చిన ఈ హంతకులు టి.వి. చూస్తున్న ఈ కుటుంబంపై తూటాల వర్షం కురిపించారు. ఆర్గురు అక్కడికక్కడ మరణించారు. అస్పత్రికి చేర్చిన ఒక స్త్రీ పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

దుండగులపై ఐ.పి.సి. 302 సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. దుండగులను గుర్తించినప్పటికీ ఇప్పటివరకు ఎవర్ని అరెస్టు చేయలేదు.

సీనియర్ కాంగ్రెస్(ఐ) నాయకుడు శ్రీ మదన్‌సింగ్ దీక్షిత్ కుమారుడు గత ఏడాది కనసీయా గ్రామస్థురాలు సంగీతాను వివాహం చేసుకున్నాడు. సంగీత తల్లిదండ్రులకు ఈ ప్రేమ వివాహం నచ్చక పోయింది.

ఆ కక్షతో సంగీతా తండ్రి దద్దు, అన్న జితేంద్రసింగ్, మరో ఆర్గురు వ్యక్తులు మదన్‌సింగ్ ఇంట్లో ప్రవేశించి విచక్షణారహితంగా కాల్పులు జరిపారు.

ఈ "దాంపత్యం" ఇకచాలు!

మధ్యప్రదేశ్‌లో బి.జె.పి-దళ్ విభేదాలు

భోపాల్, జూలై 4:

మధ్యప్రదేశ్‌లో భారతీయ జనతాపార్టీ, జనతాదళ్ "దాంపత్యం" బెడిసికొడుతోంది.

రాష్ట్రంలో అధికారంలో వున్న భారతీయ జనతాపార్టీ అనుసరిస్తున్న పక్షపాత వైఖరితో అసంతృప్తి చెందిన జనతాదళ్ శాసనసభ్యులు యీ దాంపత్యానికి స్వస్తి చెప్పాలని తమ పార్టీ కేంద్ర నాయకులను కోరాలని నిర్ణయించుకున్నారు. రాష్ట్ర రాజకీయాలలో భవిష్యత్తులో తాము నిర్వహించవలసిన పాత్ర గురించి తేల్చుకోవడానికి త్వరలో ఢిల్లీ యాత్ర చేయనున్నట్లు పార్టీ సీనియర్ శాసనసభ్యుడు శ్రీ జగదంబాప్రసాద్ నిగమ్ వెల్లడించారు.

"రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని అన్యులుగా చూస్తోంది. అసెంబ్లీలో విశ్వాస సాక్షులుగా మిగిలిపోవడం మాకు యిష్టం లేదు. ఈ ప్రభుత్వంలో మాకు న్యాయం జరగడంలేదు" అని జనతాదళ్ శాసనసభ్యులు లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో వాపోయారు.

ఇటీవల కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మధు దండావతే ఇరవై రెండు రాష్ట్ర పర్యటనలతో యీ అసంతృప్తి మరింత పెరిగింది. ఆయన తన పర్యటనలలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను బహిరంగంగానే విమర్శించారు. బి.జె.పి. ప్రభుత్వం అవలంబిస్తున్న పక్షపాత ధోరణికి విసిగిపోయిన జనతాదళ్ శాసనసభ్యులు బి.జె.పి.కి మన మద్దతు అక్కర్లేకపోతే వూరికే మనం మాత్రం ఎందుకు దానిని నెత్తినరుద్దడం? అని వారు ప్రశ్నిస్తున్నారు.

తాము అధికారాన్ని కోల్పోతే కాంగ్రెస్(ఐ) తప్పకుండా అధికారాన్ని కైవసం చేసుకుంటుందనే భావంతో బి.జె.పి. ప్రభుత్వం కాంగ్రెస్(ఐ) లో సత్సంబంధాలు పాటించడానికే ప్రయత్నిస్తోందని దళ్ శాసనసభ్యులు ఆరోపిస్తున్నారు.

జనతాదళ్ శాసనసభ్యులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ అవమానిస్తోందని వారు యిటీవల ముఖ్యమంత్రి శ్రీ పట్వాకు ఫిర్యాదు చేశారు కూడా. బి.జె.పి. వైఖరివల్ల కోపగించుకున్న దళ్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి శ్రీ రమేశ్ కూర్ ప్రభుత్వ విధానాలను బహిరంగంగానే విలేకరుల సమావేశాల్లో, సభల్లో విమర్శిస్తున్నారు. దళ్ శాసనసభ్యుల ఆగ్రహాన్ని గురించి ఆయన ముఖ్యమంత్రి శ్రీ పట్వాకు తెలిపారు.

ఇదిలావుండగా జనతాదళ్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ రామానందసింగ్, ఉపనాయకుడు డాక్టర్ రమేష్ బి.జె.పి. ప్రభుత్వంతో రహస్య సంబంధాలు కొనసాగిస్తున్నారని కొందరు దళ్ శాసనసభ్యులు తమ పార్టీ కేంద్ర నాయకత్వానికి ఫిర్యాదు చేశారు.

బి.జె.పి. నాయకులకు, రాష్ట్ర 'దళ్' అధ్యక్షుడు శ్రీ వి.సి.శుక్లాకు సత్సంబంధాలే వున్నప్పటికీ ఆయన కూడా యీ విభేదాలను పరిష్కరించలేకపోతున్నారు. అంతేకాకుండా ఆయన పార్టీలోనే ఆయనకు ఎన్నో యిబ్బందులు కలుగుతున్నాయి. మరి మధ్యప్రదేశ్ బి.జె.పి-దళ్ దాంపత్యం ఎంతకాలం కొనసాగుతుంది.?

రుమేనియాలో బ్లాక్‌మార్కెట్

బుఖారెస్ట్, జూలై 4:

రుమేనియాలో ఇటీవలి కాలంలో దొంగవ్యాపారం జోరు ఎక్కువైంది. దీనిని అణచివేయడానికి పోలీసులు సకలయత్నాలు చేస్తున్నారు. గత వారాంతానికి 1680 బ్లాక్‌మార్కెటీర్‌లను అరెస్ట్ చేశారు. వారివద్ద నుండి 2,70,000 డాలర్ల విలువైన సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. 'మార్కెట్ ఎకానమీ' దిశగా పయనం జరుపుతామని ప్రధాని పీటర్ రోమన్ వాగ్దానంకూడా చేశారు. త్వరలోనే నగరంలో దొంగవ్యాపారులందరినీ తొలగిస్తామని అధికారులు ప్రకటించారు.

సుమారు నాలుగు దశాబ్దాలపాటు దేశం నిర్దుష్టమైన ఆర్థిక విధానాలు అవలంభించింది. ఇప్పుడు ప్రజలు అన్నింటిలోనూ కొరతను ఎదుర్కొంటూ అస్థిరత్వంతో 'ఫ్రీ మార్కెట్' వైపు ముందడుగు వేస్తున్నారు. డిసెంబరు విప్లవం తరువాత ప్రవేటు సంస్థలు వ్యాపారం చేయడానికి స్వేచ్ఛ లభించిందని అధికారులు గర్వంగా చెప్పుకొంటున్నారు. అయితే దాని అనుబంధ పరిణామాలుగా దోపిడి, దొంగవ్యాపారం జరుగుతున్నాయని అంగీకరిస్తున్నారు.

ఫ్రీ మార్కెట్‌వల్ల ఇప్పటికీ కొరతగా వున్న వస్తువుల వ్యాపారంలో అనిశ్చితత ఏర్పడరాదని 'ఫ్రీ ట్రేడ్ యూనియన్ ఇన్ కామర్స్' అధ్యక్షుడు వసిల్ సెబె అన్నారు. దీనివల్ల వ్యాపార సంస్థ వస్తువుల సరఫరా మెరుగుదలకు క్రొత్త వనరులు వెతుక్కోగలరని ఆయన తెప్పారు.

అయితే ఉత్పాదనా రంగాలలో వ్యాపారసంస్థలపై ఉన్న ఆంక్షలు ప్రవేటురంగం దీనిలో ప్రవేశించడానికి ఆటంకంగా నిలుస్తున్నాయి. 20 మంది ఉద్యోగులను నియమించుకోడానికి మాత్రమే వీటికి అనుమతినిస్తున్నారు. అదేవిధంగా న్యాయవ్యవస్థ మాజీ నియంత నికోలే సెసెస్కూ కాలంలో ఉన్నంత కఠినంగానూ వుంది. వీటన్నిటివల్ల అధికంగా వస్తువులు దొరకాలంటే బ్లాక్‌మార్కెట్ ఒక్కటే మార్గమవుతోంది. చాలా సమయాల్లో ఇవి ఫ్యాక్టరీ లేదా స్టోర్‌ల నుండి దొంగిలించినవే అవుతున్నాయి.

దేశవ్యాప్తంగా ఆహారం, నిత్యావసర వస్తువుల కొరత తీవ్రస్థాయికి చేరుకుంది. గత నెలలో 50,000 డాలర్ల విలువైన కాఫీ దొంగతనం జరిగింది. దీనితో కేవలం 5వ వంతు మాత్రమే స్వాధీనమయింది. అయితే జూలై 11 నుండి అమలులోకి వచ్చే కస్టమ్స్ నూతన నిబంధనలు బ్లాక్ మార్కెటీర్ల ఆటలు కట్టించగలవని అధికారులు ఆశిస్తున్నారు. దీనివల్ల దేశం లోపలికి, బయటకు తీసుకుపోయే వస్తువులపై ఆంక్షలు ఏర్పడతాయి.

స్టాలిన్ చెప్పిన అబద్ధం!

స్టాలిన్ అంతటి వ్యక్తి అబద్ధం ఆడతాడని ఊహించగలరా?

కాని స్టాలిన్ అబద్ధాలు చెప్పేవాడని సోవియెట్ పత్రిక "ఇజ్వెస్తియా" వెల్లడించింది. తన వయస్సు విషయంలోనే స్టాలిన్ అబద్ధం చెప్పాడట! విధానికి చరిత్ర పుస్తకాలలో వ్రాసినదానికన్నా స్టాలిన్ ఒక సంవత్సరం పెద్దవాడట! ఆయన అసలు పుట్టినరోజు 1878 డిసెంబర్ అరవతేదీ. కాగా - స్టాలిన్ మాత్రం తన పుట్టినతేదీని 1879 డిసెంబర్ 21గా ప్రకటించుకున్నాడు. పిన్నవయస్కునిగా కన్పించాలని స్టాలిన్ తాపత్రయపడటమే ఇందుకు కారణమని ఇజ్వెస్తియా పేర్కొన్నది.

స్టాలిన్ విధానాలను ఇటీవలి కాలంలో సోవియెట్ ప్రభుత్వం విరసించటం, ఆయనను నియంతగా చిత్రీకరించటం పాఠకులకు గుర్తుండే ఉంటుంది.

విశ్వదర్శనం

హంతకుడిగా మారిన మార్లన్ బ్రాండో పుత్రరత్నం!

మార్లన్ బ్రాండో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన చలనచిత్ర నాయకుడు! ఆస్కార్ అవార్డు పొందిన ఈ మేటి నటుడు ఈమధ్య ఒకరోజు లాస్‌ఏంజెల్స్ సమీపంలోని శాంటామోనికా పర్వతాలలోని తన ప్రాసాదం నుంచి పోలీసులకు ఫోను చేసి "మాయింట్లో హత్య జరిగింది! వెంటనే వచ్చి హంతకుడిని పట్టుకు పొండి' ' అని తెలియజేశారు! పోలీసులు మందిమార్బలంతో వచ్చి హంతకుడెక్కడ? అని అడిగారు. బ్రాండో వెంటనే తన కుమారుడయిన క్రిస్టియన్ బ్రాండోని చూపించారు. 32 సంవత్సరాల వయస్సు వున్న క్రిస్టియన్ బ్రాండో 26 సంవత్సరాల వయస్సు వున్న డాగ్ డ్రాలెట్ అనే యువకుడిని పిస్టల్‌తో తన గదిలోనే కాల్చిచంపాడు. ఇంతకూ డ్రాలెట్ ఎవరనుకున్నారు. క్రిస్టియన్ బ్రాండో సవతి సోదరి చెయెన్నీ బ్రాండో ప్రియుడు! క్రిస్టియన్ బ్రాండోకి చెల్లెలంటే అమితమయి యిష్టమట! డ్రాలెట్ తనను సరిగ్గా ఆదరించడంలేదని, యిష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడనే చెయెన్నీ అన్నకు ఫిర్యాదు చేసింది. చెయెన్నీ, డ్రాలెట్ మొన్న, మొన్నటి వరకూ తాహితీ దీవులలో కలిసిమెలిసి వుండేవారు.

డ్రాలెట్ మూలంగా చెయెన్నీ గర్భవతి అయింది. ఆ తరువాత డ్రాలెట్ యిటీవలనే కాలిఫోర్నియాకు మకాం మార్చి వేశాడు., కాబోయే మామగారింటికి వచ్చిన డ్రాలెట్‌కు యింట్లో క్రిస్టియన్ బ్రాండో తారసపడ్డాడు. చెయెన్నీ గురించి యిద్దరికీ, మాటా, మాటా వచ్చింది. క్రిస్టియన్ కోపం పట్టలేక తన దగ్గరవున్న 0.45 పిస్టల్ తీసి డ్రాలెట్ తలలో కాల్చాడు!

డ్రాలెట్ వెంటనే ప్రాణాలు వదిలాడు! ఆ సమయంలో యింట్లో మరోచోట మార్లన్ బ్రాండో, అతని భార్య, కుమార్తె చెయెన్నీ వున్నారు.

క్రిస్టియన్ గదిలో పోలీసులకు చిన్నతరహా ఆయుధాగారం కనిపించింది. చిన్నతరహా మెషిన్‌గన్ నుంచి చిన్న పిస్టల్ వరకు ఆగదిలో చాలా వున్నాయి. యివన్నీ నావికావు. మా అబ్బాయివి తీసుకువెళ్లండి! అని మార్లన్ బ్రాండో పోలీసులకు ఎంతో విసుగ్గా చెప్పాడు.

ఇక్కడ బ్రాండో కుటుంబ చరిత్రను కుప్పలంగా వివరించడం అవసరం.

మార్లన్ బ్రాండో ఎంతో మందిని వివాహం చేసుకున్నారు. అతడి మొదటి భార్య పేరు అన్నా కష్ఫీ. యిద్దరూ విడాకులు యిచ్చుకున్న సమయంలో కష్ఫీ, కొడుకు క్రిస్టియన్ బ్రాండోతో సహా మెక్సికో వెళ్లిపోయింది. ఆ తరువాత తాహితీకి చెందిన తరితాహెరి పీయాను బ్రాండో వివాహం చేసుకున్నాడు. 1962 లో విడుదలయిన "మ్యూటినీ ఆన్ ది బౌంటీ"లో మార్లన్ బ్రాండో హీరో కాగా తరిత హీరోయిన్! వీరికి చెయెన్నీ పుట్టింది. క్రిస్టియన్ బ్రాండోకు కూడా వివాహం జరిగింది. 1986లో క్రిస్టియన్ తన భార్య మేరీ కెన్నెడీకి విడాకులు యిచ్చాడు. పైన్నూలు విద్యనే పూర్తిచేయకుండా చదువుకు స్వ[illegible] చెప్పిన క్రిస్టియన్-బ్రాండో వెల్లర్[illegible] చెట్లు నరికేవానిగా, నటునిగా [illegible] కాల పనులు చేశాడు.

క్రిస్టియన్ యిప్పుడు తాను [illegible] రివీ హత్య చేయలేదు, అమాయ[illegible]డిని అంటగట్టాడు. "ఇది ఏ [illegible] గానూ [illegible]" అని అతడి తర[illegible] వ్యాయవాది ఏరియం కస్టెలో వ[illegible]స్తున్నారు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకువిడి పరాయణము పరమ ధర్మపథములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

పొదుపు చర్యలు

దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దడానికి, స్వస్థత చేకూర్చడానికి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నది. మంత్రులు, సీనియర్ అధికారుల విదేశీ పర్యటనలపై ఖర్చును ఇరవై శాతం తగ్గిస్తూ విదేశాలలోని మన రాయబార కార్యాలయాలు, తదితర ఆఫీసులకింద పెట్టే ఖర్చును పరిమితంచేస్తూ తీసుకున్న చర్య ఆర్థిక క్రమశిక్షణ కోసం, పొదుపుకోసం నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం పడుతున్న ఆరాటాన్ని రుజువుచేస్తున్నది.

ఆర్థిక మంత్రి శ్రీ మధుదండావతే జనాకర్షణమైన విధానాలపైవుగాక క్రమశిక్షణాయుతమైన ఆర్థికపంథాపైవు మొగ్గివున్నారనే సంగతి రూఢీ అవుతున్నది. కొన్ని వర్గాలకు బాధ కలిగించడం ద్వారానైనా దేశ ఆర్థిక పరిస్థితిని బాగుచేసుకోవాలనే ఆరాటం ఆయన తీసుకుంటున్న నిర్ణయాలలో ప్రస్ఫుటమవుతున్నది. నికర లోటును 13790 కోట్ల రూపాయలనుంచి 7206 కోట్ల రూపాయలకు తగ్గించడానికి గత బడ్జెట్‌లో శ్రీ దండావతే పెట్రోలు, డీసెల్ ధరల అసాధారణ పెంపు వంటి అప్రియ నిర్ణయాలను వెక్కించిని తీసుకున్నారు. పెట్రోలు సరఫరాపై ఆంక్షలు విధించారు. ఇప్పుడు విదేశీ యాత్రలపై వేటు వేయడం విదేశాలలో మన ఖర్చును తగ్గించే నిర్ణయాలు తీసుకోవడం కూడా విదేశీ మారకద్రవ్యాన్ని పొదుపుచేసే యత్నమే. ఫ్రంట్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే ఖజానా ఖాళీ అయిపోయిందని ప్రకటించింది. అది గత ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేసే నినాదమనే విమర్శకూడా వినవచ్చింది. గత అనేక సంవత్సరాలుగా క్రమశిక్షణాయుతమైన, కట్టుదిట్టమైన ఆర్థిక నిర్ణయాలు తీసుకొనకపోవడంవల్ల, అప్రధానమైన రంగాలలో అతిగా ఖర్చు పెట్టడంవల్ల, చేయి చాచడానికి వెనుకాడకపోవడంవల్ల విదేశీ రుణభారం పెరిగిపోయి, దేశంలో ద్రవ్యోల్బణ ధోరణులు పరాకాష్ఠకు వచ్చాయన్న వాస్తవాన్ని ఫ్రంట్ ప్రభుత్వం గమనించింది. దేశ ఆర్థిక సౌష్ఠవం జాతి అవసరాలను తట్టుకొనేటంత బలంగా లేదని గ్రహించింది. ఇకనుండి అయినా మన ఆర్థిక నావకు సరైన చుక్కానిని అమర్చాలనే ప్రయత్నం ఆరంభించింది. అది వరంవరగా తీసుకుంటున్న చర్యను ఇందులో భాగమనే అర్థం చేసుకోవలసివుంది.

ప్రవాస భారతీయుల డిపాజిట్లతో కలుపుకొని మొత్తం మన విదేశీ రుణభారం గత ఏడాది మార్చినాటికే 84 వేల కోట్ల రూపాయలు. ఇది యీ ఆర్థిక సంవత్సరం అంతానికి లక్షకోట్ల రూపాయలు దాటుతుంది. దీనిపై ఏటా 30 శాతం వడ్డీ చెల్లిస్తున్నాం. దీనికి తోడు మన విదేశీ మారక నిల్వలు కనీసస్థాయిలకంటే ఘోరంగా తగ్గిపోయి అధోగతిని చేరుకున్నాయి. మామూలుగా దేశావసరాలకు మూడు మాసాలపాటు సరిపడే స్థాయిలో విదేశీమారక నిల్వలు వుండాలి. మన వద్ద ప్రస్తుతమున్న నిల్వలు ఒకటిన్నర మాసాలకు మాత్రమే సరిపోతాయి. ఈ పరిస్థితులలో విదేశీ మారకద్రవ్యాన్ని పొదుపుచేసే ఆలోచన ఎంతైనా సమర్థించదగినది.

విదేశీ యాత్రలను తగ్గించడం, విదేశాలలోనూ మన కార్యాలయాలకింద వ్యయాన్ని పరిమితం చేయడం ద్వారా ఏటా 4000 నుంచి 5000 కోట్ల రూపాయల మారకద్రవ్యాన్ని పొదుపు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. ప్రభుత్వం ఇంటా బయటా ఖర్చు తగ్గించుకోవడంద్వారా లోటును భర్తీ చేసుకుంటానని చెప్పడమూ, అందుకు కొన్ని నిర్ణయాలను ప్రకటించడమూ కొత్తకాదు. ఆ నిర్ణయాలు గట్టిగా అమలు అయి డబ్బు పొదుపు కావడమే ఆశించినంతగా జరగడంలేదు. ఫ్రంట్ ప్రభుత్వమైనా యీ లక్ష్యసాధనలో కృతకృత్యురాలు కాగలదని ఆశిద్దాం. విదేశాలలోని ఖర్చుతోబాటు దేశవాళీ ఖర్చును కూడా ప్రభుత్వం తగ్గించుకోవలసివుంది. ఏది అవసరమో, ఏది కాదో, ఎక్కడ పెట్టవచ్చో, ఎక్కడ పెట్టకూడదో సరిగా నిర్ణయించుకొని దుబారా వ్యయాన్ని తగ్గించుకోవలసివున్నది. దేశంలోకూడా మంత్రులు జరిపే పర్యటనలలో ఆర్భాటాన్ని తగ్గించుకోవలసివుంది.

విదేశీ మారకద్రవ్య నిల్వలు చిక్కిపోవడంతోపాటు ద్రవ్యోల్బణం సమస్యకూడా నానాటికీ వికృతరూపం ధరించి ధరలను విపరీతంగా పెంచి ప్రజల సవనాడులనూ తోడివేస్తున్నది. నానాటికీ ప్రబలమౌతున్న సమాంతర ఆర్థిక వ్యవస్థ ఖాతాలకు, పన్నులకు అందని నల్లధనం మహమ్మారి బతుకును దుర్భరం చేస్తున్నది. దేశంలో ఏటా 40 వేల కోట్ల రూపాయల నల్లధనం కూడుతున్నదని, స్మగ్లింగ్ ద్వారా 40 వేల కోట్ల నల్లధనం చేరుతున్నదని ఆర్థిక మంత్రి మధుదండావతే స్వయంగా వెల్లడించారు. ఐరావతంలాంటి ఈ నల్లధనం ప్రభావం మార్కెట్ మీద, ధరలమీద విపరీతంగా పడుతున్నది.

నల్లధనాన్ని వెలికితీయడానికి గత ప్రభుత్వాలు అనేక చిట్కాలు ప్రయోగించాయి. గుప్తధనం స్వచ్ఛంద వెల్లడికి రాయితీలను, ప్రోత్సాహకాలను ప్రకటించాయి. కాని వాస్తవంలో వెలికివచ్చిన నల్లధనం బహుస్వల్పం. పన్నులవేటుకు దొరకకుండా అపారమైన ధనరాసులను, ఆస్తులను, సంపదను కుప్పవేసుకుని కులకడం మన కుబేరులకు మానసికానందాన్ని కలిగించే అంశం. ఎంతటి ఆకర్షణీయమైన పథకమూ వారిని ఆకట్టుకోలేకపోవడానికి కారణం ఇదే అయివుండాలి. ఫ్రంట్ ప్రభుత్వంకూడా ఈ వర్గాలను బ్రతిమలాడి వారి నల్లజేబులను కొల్లగొట్టాలనే ఆలోచన చేస్తున్నట్లు ఆర్థికమంత్రి అభిప్రాయాలనుబట్టి వెల్లడవుతున్నది. వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలక్రింద పెట్టుబడిగా పెట్టించడం ద్వారాను గుప్తధనం గుట్టలను జాతీయ ఆర్థికాభివృద్ధికోసం వినియోగింపచేయాలని ఆర్థికమంత్రి యోచిస్తున్నారు. ఇలా బయటపడే నల్లధనంపై పన్నురాయితీని ప్రకటించదలచినట్లుకూడా ఆయన వెల్లడించారు. ఏటా పేరుకుపోతున్న 80 వేలకోట్ల రూపాయల నల్లధనంలో నగం మొత్తాన్నైనా ఈ మార్గంలో వెలికిరప్పించగలిగితే ఫ్రంట్ ప్రభుత్వం అపూర్వవిజయాన్ని సాధించినట్టే అవుతుంది. మంత్రాలకు చింతకాయలు రాలితే మంచిదే. అది అంత తేలికైన విషయంకాదు. అయితే ఆర్థిక క్రమశిక్షణను, ఇతోధికమైన పొదుపును సాధించడంకోసం ఫ్రంట్ పాలకులు చిత్తశుద్ధితో చేస్తున్న ప్రయత్నాన్ని మెచ్చుకోవలసివుంది.

దివాళాకోరు రాజకీయవ్యవస్థ
దోషభూయిష్ఠమైన రిజర్వేషన్లు

మన రాజ్యాంగ రచయితలు స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత దేశంలో వివక్షాలంగా అణచివేతకు గురైన వర్గాల ప్రజలకు న్యాయంచేకూర్చి అట్టివారిని ప్రగతి పథంలో పయనించేలా చేయాలనే సదుద్దేశ్యంతో అన్నిరంగాలలోను రిజర్వేషన్లను ప్రవేశపెట్టే నిబంధనను రాజ్యాంగంలో పొందుపరిచారు. ఈ నిబంధన కాలపరిమితి దాటిన తరువాతకూడా ఏ పార్టీ అధికారులోకి వచ్చినా దానిని పొడిగించుకుంటూనే పోతున్నారు. అంతేకాకుండా రిజర్వేషన్లకు అర్హమైన కులాల జాబితానుకూడా సమయానుకూలంగా విస్తరించుకుంటూ పోవడం జరుగుతోంది. ఈ రిజర్వేషన్ల ఆయుధం ప్రత్యేకంగా రాజకీయ పార్టీలకు ఓట్లు సంపాదించిపెట్టే తురుపుముక్కగా తయారు అయిందనడంలో సందేహంలేదు.

ఒక ప్రక్క కుల, మత రహిత సమాజస్థాపనకు కృషి చేస్తున్నామని అన్ని పార్టీలూ ప్రగల్భిస్తున్నప్పటి వారే కుల మత వ్యవస్థకు పరోక్షంగా ఎరువు నువేసి పెంచి పోషిస్తూ మనుగడ జరుపుకుంటున్నారన్నది సత్యదూరంకాదు.

అసలు ఈ రిజర్వేషన్ల వలన కలిగే ప్రయోజనం ఎవరు పొందుతున్నారు? ఎంతవరకు ఇది సమసమాజ స్థాపనకు దోహదం చేస్తోంది? ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతికితే వచ్చే జవాబు ఆశ్చర్యకరంగా ఉంటుంది. మన రాజ్యాంగ రచయితలు ఆశించిన అసలు ప్రయోజనాలను సాధించకపోగా, దీనివలన ప్రజలదృష్టి మళ్ళి, అనేక వర్గాలుగా చీలిపోయి, వైషమ్యాలు పెంచుకొనుటకు బాగా దోహదం చేయడమేకాక, రాజకీయలబ్ధి మాత్రం వివిధ రాజకీయ పార్టీలు అమితంగా పొందుతూ జయప్రదంగా జనవంచన చేయగల్గుతున్నాయి. కాగా దీనివలన దేశయువత ఎంత నిర్వీర్యం అగుచున్నదో, ఎంత సంకుచిత దృష్టికి 'బలి' అవుతున్నదో ఎవరూ పట్టించుకోడంలేదు.

విపరీతమయిన ఈ బుజ్జగింపు ధోరణి ఎంతవరకూ పోయిందంటే ఉద్యోగాలలో రిజర్వేషన్లు చేయబడిన పోస్టులకు తగిన అభ్యర్థులు అట్టి అర్హతగల కులములలో లభించకపోయినట్లైతే ఆ పోస్టులను ఖాళీగానే ఉంచే పద్ధతి అమలులోకి వచ్చింది! ఇందుకు చక్కని ఉదాహరణ గత లోక్‌సభ ఎన్నికలముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని శాఖలలోను ఈ విధంగా ఖాళీగా పడిఉన్న ఉద్యోగాలకు ప్రత్యేక ప్రకటనల ద్వారా దరఖాస్తులు కోరడమే, అయినా కూడా వారు ప్రకటించిన ఖాళీలకు కనీసం ఇరవైఅయిదు శాతం అభ్యర్థులు కూడా లభించలేదనేది తెలియవచ్చింది.

అసలు మన రాజ్యాంగ నిర్మాతలు ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించమన్నారా? ప్రమోషన్లలో కూడా రిజర్వేషన్లు కల్పించమన్నారా? ఏమిటీ దీని కథాకమామిషు. ఇదికూడా ఆలోచించదగ్గదే.

కొన్ని వర్గాల ప్రజ దశాబ్దాలుగా అణచివేతకుగురై దుర్భర దారిద్ర్యాన్ని, నిరక్షరాస్యతను, అవమానాలను అనుభవిస్తూ వచ్చేరనేది కాదనలేము. వారికి కావలసినదేమిటి, అట్టి వర్గాల ప్రజలు తగిన విద్యపొంది జీవితంలో పురోభివృద్ధి సాధించుటకు అవకాశం కల్పించడమనేదే ఈ రిజర్వేషన్ల ముఖ్య ఆశయం. కాని నేడు జరుగుతున్నదేమిటి. అట్టి వర్గాల వారికి చదువు సంధ్యల కొరకు ధన, వస్తురూపేణా సహాయం చేయడమేకాక, వారికి ఉద్యోగాలలో తక్కువ మెరిట్‌తో అవకాశం కల్పించడం, అట్టి వ్యక్తులు పై మెట్టు ఎక్కేవరకూ అడుగడుగునా రిజర్వేషను మెట్లుచేసి పైకి నెట్టుకుంటూ పోవడం దీనితోనే నిజానికి వారిని, మిగిలిన వర్గాలనూ నిర్వీర్యులుగా చేస్తున్నారు. సమాన విద్యార్హతలు కలిగి రెండు వేర్వేరు వర్గాల యువతలో మోతాదుకు మించిన ఈ విచక్షణ చూపడం వలన పరస్పర ద్వేషాగ్ని రగులుటయేకాక యువతలోని ప్రతిభాపాటవాలను నీరుగార్చి, ముందు ముందు అసమర్థతయే రాజ్యమేలగల పరిస్థితికి దారి తీస్తోంది.

మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ 42 సంవత్సరాల కాలంలో జరిగినదేమిటి? లోగడ కొన్ని దశాబ్దాలు కొన్ని వర్గాలు అణచివేతకు గురయ్యాయి కనుక, ఇప్పుడు మిగిలిన వర్గాలను అణచివేసి వారి ప్రతిభకు సమాధికట్టి, ప్రతిభా పాటవాలకు మంగళహారతి ఇచ్చి, నిర్వీర్య సమాజాన్ని తయారు చేయడమే. ఇప్పుడు కొన్ని రిజర్వేషన్లకు అనర్హమైన వర్గాలవారు దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తూ ఉద్యోగాలు దొరకని పరిస్థితిలో బ్రతుకుబారాన్ని ఈడుస్తున్నారనే సత్యాన్ని ఇప్పటికైనా మన ప్రభుత్వాలు అవగాహన చేసుకొని ఈ రిజర్వేషన్ల పద్ధతిని తగుమోతాదులో మాత్రమే అమలు జరిపితే అది శ్రేయోదాయకం.

తగు విద్యార్హతల కొరకు కొన్ని వర్గాలకు అవకాశం కల్పించి, ధన, సాధన సంపత్తి సహాయం చేయడంలో తప్పలేదు. కాని ఆ తరువాత కూడా మిగతా వారిని అణగద్రొక్కి ఇంకొకరిని పైకి త్రోయడం అర్థంలేనిపని. గతంలో అణగద్రొక్కి ఉండినవారికి సహాయం చేస్తూ ప్రస్తుత కాలమాన పరిస్థితులను అవలోకించి ఏ వర్గానికి చెందిన వారైనా విద్యాభ్యాసానికి తగుస్తోమతలేని వారికి చేయూత ఇచ్చినచో ప్రయోజనకర మవుతుంది.

దీనివలన కుల, మత ద్వేషాగ్ని తప్పక చూపుమాసి అన్ని వర్గాల ప్రజలు సహజీవనం సాగించగల వాతావరణం ఏర్పడుతుంది.

రిజర్వేషన్ల విధానాన్ని ఇప్పటివలెనే కొనసాగిస్తూ పోయినట్లయిన ఈ శతాబ్ది చివరకు మనకు మిగిలేది పరస్పర ద్వేషాలు, నిరాశా నిస్పృహలకు లోనయిన యువత, అసమర్థ అవకాశవాద సమాజమేనన్నది మరుదరాదు. ఈ విషయమై ప్రభుత్వం శ్రద్ధచేసి ఒక విస్తృత ప్రాథమికతగల నివుణుల సంఘాన్ని నియమించి, ఇంతవరకు అమలుచేసిన రిజర్వేషన్ల పద్ధతి ఎంతవరకూ అసలు అర్హతగల వారికి లభించింది, ఎంత దుర్వినియోగం జరిగింది, దొడ్డిదారిన ఎంత మంది స్వార్థపరులు లబ్ధి పొందారు అనే విశ్లేషణ జరిపించాలి, అంతేకాక రిజర్వేషన్లకు అనర్హమైన వారెంతశాతం దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారో కూడా సర్వే చేయించి, ఈ నివేదికపై ఆధారపడి రిజర్వేషన్ల విధానాన్ని తగు విధంగా మార్పు చేయాలి. ప్రస్తుత రిజర్వేషన్ల కాలపరిమితి ముగిసిన తరువాత, కుల మతాల ప్రాతిపదికకు స్వస్తిచెప్పి, ఆర్థిక పరిస్థితుల ఆధారంగా అన్ని వర్గాలకు చేయూతనిచ్చే నూతన విధానాన్ని అమలుచేస్తే హర్షణీయంగా ఉంటుంది. ఇట్టి నూతన విధాన రూపకల్పనవల్ల రాజకీయ లబ్ధిరీ లోటుండదు. అట్టి లబ్ధియొక్క పరిధి పెరుగుతుందే కాని తరుగదు.

—యడవిల్లి సూర్యప్రకాశరావు

వినితీరవలసిన వివాహ విశేషం

పెళ్ళిళ్లు స్వర్గంలో జరుగుతాయని అంటుంటారు. ఆ విషయం ఎలా వున్నా, మొహమ్మద్‌కు, సల్మాకు జరిగిన వివాహం మాత్రం ఒక విధంగా స్వర్గంలోనే జరిగినట్టు చెప్పవచ్చు. వధువు చూస్తే ఒక రాజాగారి కూతురు. వరుడు అల్‌ముక్తూం షేక్ రషీద్ బిన్ సయీద్ కొడుకు. ఇక రంగు, రంగుల వైభోగాలకు, విలాసాలకు, అట్టహాసాలకు లోటు ఏముంటుంది చెప్పండి. 1981లో దుబాయ్‌లో జరిగిన ఈ వివాహానికి దాదాపు అరవై ఆరుకోట్ల రూపాయలు ఖర్చు అయ్యింది. విందులు, వినోదాలలో కనులవిందుగా ఈ వివాహం ఏడు రోజులపాటు జరిగింది. ఈ పెళ్లి కోసం ఏకంగా ఒక స్టేడియంనే నిర్మించేశారు. ప్రపంచంలో జరిగిన అత్యంత ఖరీదైన వివాహ మహోత్సవం ఇదేనట.

అర్ధరాత్రి బ్యాంకు

మధ్యాహ్నం ఆదరాబాదరా రెండు మెతుకులు నోట్లో వేసుకువెళ్ళగలికే బ్యాంకు కష్టేసారని ఇప్పుడు న్యూఢిల్లీ వాసులెవరూ విందులు తొక్కడంలేదు. ఎందుకంటే, మరి అక్కడ రాత్రిపూట్‌ప్లేస్‌లో ఉన్న 'పాంకాంగ్' బ్యాంకు విధి విరామం లేకుండా 24 గంటలూ ఏకబిగిన పన్జేస్తూనే వుంటుందికద మీద. అక్కడ కాతా తెరవి బాంకాదారులు అర్ధరాత్రి, అపరాహ్ణవేళ అన్నకుండా ఎప్పుడేనా దర్జాగా వెళ్ళి చెక్కు కాష్ చేసుకోవచ్చు. అందుకోసం ఆ బ్యాంకు కస్టమర్లందరికీ ఎలెక్ట్రానిక్ టెల్లర్ కార్డు లిచ్చారు. వీటిపై కోడ్ నంబరు వుంది. మోసానికి 'చోపు' లేదు!

ఖరీదైన పాముపిషం

పాము విషాన్ని మందుల తయారీ తదితర వాటిలో వాడతారన్న సంగతి తెలిసిందే. పాము విషాలన్నిటిలోనూ నాగుపాము విషం ఖరీదైనది. దీని గ్రాము విషం ఖరీదు రెండు వేల రూపాయలు. విషమే వేరు అనుకొంటే వెల మరింత చేదుగా వుంది.

శ్రీలంక తమిళ సమస్య
ప్రధాని తెలిసి వ్యవహరించాలి

శ్రీలంక అధ్యక్షుడు శ్రీ ప్రేమదాస లిబరేషన్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్.టి.టి.ఇ.)కి ఏర్పడిన రాజకీయ మైత్రి శ్రీలంక నుండి భారత శాంతి పరిరక్షణ దళం ఉపసంహరణకు దారి తీసింది. ఈ మైత్రి, గత దశాబ్దంగా రావణ కాష్ఠంలా మండుతున్న తమిళ సమస్య పరిష్కారానికి దోహదం చేయగలదని కూడా ఆశ గొల్పింది. అయితే ఇప్పుడు జరుగుతున్న సంఘటనలు ఆ ఆశను అడియాస చేస్తున్నాయి.

1987 జూలై మాసంలో భారత్-శ్రీలంక ఒప్పందం ప్రకారం తమిళ తీవ్రవాదులను నిరాయుధులను చేయడానికై భారత శాంతి పరిరక్షణ దళం శ్రీలంకలో ప్రవేశించింది. తమిళ తీవ్రవాద వర్గాలలో బలమైన లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం ఆయుధాలు అప్పగించడానికి నిరాకరించటంతో భారతదళాలు ఆ వర్గంపై సైనిక చర్యకు ఉపక్రమించాయి. మొదట కొంత ప్రతిఘటన ఎదురయినప్పటికీ భారతదళాల ధాటికి తట్టుకోలేక శ్రీలంకలోని ఉత్తర, తూర్పు రాష్ట్రాలలోని పట్టణ ప్రాంతాలను ఖాళీ చేసి వారు సమీప అరణ్యాలకు పారిపోయారు. అక్కడి నుండే భారత దళాలపై గెరిల్లా యుద్ధం ప్రారంభించారు. భారతదళాలు శ్రీలంకలో ఉన్న తరుణంలోనే "ఈశాన్య రాష్ట్ర మండలికి" జరిగిన ఎన్నికలను లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం బహిష్కరించగా, ఈలం పీపుల్స్ రివల్యూషనరీ లిబరేషన్ ఫ్రంట్ (ఇ.పి.ఆర్.ఎల్.ఎఫ్.) ఆ ఎన్నికలలో పాల్గొని విజయం సాధించి శ్రీ వరదరాజ పెరుమాళ్ ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. దీనితో లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం తీవ్రవాదులు ఈలం పీపుల్స్ రివల్యూషనరీ లిబరేషన్ ఫ్రంట్‌పై మరింత పగబట్టారు.

ఈలోపు శ్రీలంక పార్లమెంటుకు జరిగిన ఎన్నికలలో మొదటి నుండి భారత-శ్రీలంక ఒప్పందాన్ని వ్యతిరేకిస్తున్న శ్రీ ప్రేమదాస విజయం సాధించి అధ్యక్షుడయ్యారు. అలా అధికారంలోకి వచ్చిన శ్రీ ప్రేమదాస లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం నాయకుడు శ్రీ ప్రభాకరన్‌తో సఖ్యత కుదుర్చుకుని "శాంతి సేన" ఉపసంహరణ కోసం భారత్ మీద తీవ్ర ఒత్తిడి తెచ్చారు. ఇదే సమయంలో శ్రీలంక దళాలు దక్షిణ ప్రాంతంలో సింహళ జాత్యహంకార ఉద్యమాన్ని, జనతావిముక్తి పెరుమునలను తుడిచిపెట్టడంలో విజయం సాధించాయి.

ఇంచుమించు ఈ సమయంలోనే భారతదేశంలో జరిగిన ఎన్నికలలో నేషనల్ ఫ్రంట్ అధికారంలోకి వచ్చింది. పొరుగు దేశాలతో సంబంధాలను మెరుగుపర్చుకునే విధానంలో భాగంగా శ్రీలంక నుండి భారత్ దళాలను గత మార్చిలో ఉపసంహరించింది. ఇందుకు పాకిస్తాన్ సరిహద్దులలో ఏర్పడిన ఉద్రిక్తత కూడా దోహదం చేసింది. భారత దళాల ఉపసంహరణ అనంతరం శ్రీలంకలో తమిళ ప్రాంతాలైన ఉత్తర, తూర్పు ప్రాంతాలను లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం మరా పునరాక్రమించింది. లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం నుండి ప్రాణాలు రక్షించుకొనుటకు ఇతర తమిళ పోరాట వర్గాలు నిరాయుధులుగా భారత్‌కు శరణార్థులై తరలివచ్చారు. ఈశాన్య రాష్ట్రమండలి ముఖ్యమంత్రి శ్రీ వరదరాజ పెరుమాళ్ సైతం ఎల్.టి.టి.ఇ. నుండి ప్రాణరక్షణ కోసం గుర్తు తెలియని దేశానికి పలాయనం చిత్తగించక తప్పలేదు.

భారతదళాల ఉపసంహరణ కోసం ప్రేమదాస ప్రభుత్వానికి, తమిళ పులులకు (ఎల్.టి.టి.ఇ.) మధ్య ఏర్పడిన రాజకీయ మైత్రి మూణ్ణాళ్ల ముచ్చటే అయింది. తమిళ పులులతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రేమదాస ప్రభుత్వం వరదరాజ పెరుమాళ్ నాయకత్వంలోని ఈశాన్య రాష్ట్రమండలి ప్రభుత్వాన్ని రద్దు చేయకపోవడం, ఈశాన్య రాష్ట్రమండలికి అధికారం బదిలీకి సంబంధించిన రాజ్యాంగ సవరణను జాప్యం చేయడం, తమిళ ప్రాంతాలైన ఉత్తర, తూర్పు ప్రాంతాలలో శ్రీలంక సైన్యాలను ప్రవేశపెట్టడం తమిళ పులులకు (ఎల్.టి.టి.ఇ.) ఆగ్రహం కలిగించింది. ఫలితంగా ఇరువర్గాల మధ్య జూన్ 10వ తేదీ నుండి తిరిగి పోరాటం ప్రారంభమైంది. ఫలితంగా రెండు లక్షల మంది తమిళ ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వివిధ శరణార్థి శిబిరాలలో తలదాచుకుంటున్నారు. కొంతమంది తమిళనాడును శరణార్థులుగా బయలుదేరినట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం తమిళ పులులకూ, శ్రీలంక సైన్యానికి మధ్య జరుగుతున్న పోరాటంలో 1000 మందికి పైగా తమిళ పులులు (ఎల్.టి.టి.ఇ.) మరణించినట్లు తెలుస్తోంది. తమిళ పులుల ఆధీనంలోని ప్రాంతాలను విముక్తి చేయటకు శ్రీలంక సైన్యాలు విరయత్నం యుద్ధంలో అమెరికా ఉపయోగించిన అతి దారుణమైన నాపాం రసాయన బాంబులను సైతం ప్రయోగిస్తున్నట్లు తెలుస్తోంది.

మద్రాసులో ఇటీవల నాటకీయంగా జరిగిన మారణకాండలో ఈలం పీపుల్స్ రివల్యూషనరీ లిబరేషన్ ఫ్రంట్ (ఇ.పి.ఆర్.ఎల్.ఎఫ్.) కి చెందిన పద్నాలుగు మంది దారుణంగా వదించబడ్డారు. వీరిలో ఆ ఫ్రంట్ సెక్రటరీ జనరల్ కె. పద్మనాభ, ఈశాన్య రాష్ట్రమండలి ఆర్థిక మంత్రి కూడా ఉన్నారు. ఈ హత్యాకాండతో శ్రీలంక తమిళ వర్గాల పోరాటం మరోసారి భారత భూభాగంపైకి విస్తరించినట్లయింది. ఈ హత్యాకాండకు ఒడిగట్టింది తమిళ పులులే (ఎల్.టి.టి.ఇ.) అనడంలో సందేహం లేదు. మొదటి నుండి డి.ఎం.కె. నేత, తమిళనాడు ముఖ్యమంత్రి అయిన కరుణానిధి తమిళ పులుల (ఎల్.టి.టి.ఇ.) పట్ల అవలంబించిన పక్షపాత వైఖరే మద్రాసులో జరిగిన హత్యాకాండకు కారణం. గత రెండు నెలలుగా తమిళనాడులో తమిళ పులుల శిక్షణా కేంద్రాలపై వస్తున్న వార్తలను ముఖ్యమంత్రి, పోలీస్ డైరెక్టర్ జనరల్ ఖండిస్తున్నప్పటికీ, వారి ఖండనలు నిజం కావని మద్రాసు హత్యాకాండ రుజువు చేసింది. గత లోక్‌సభ ఎన్నికలలో ఎ.ఐ.ఎ.డి.ఎం.కె. -కాంగ్రెస్ కూటమి చేతిలో భంగపడిన ముఖ్యమంత్రి కరుణానిధి, తమిళ పులుల సహాయంతో స్వతంత్ర ద్రవిడస్తాన్ ఉద్యమాన్ని పునః ప్రారంభించి తమిళనాడులో అడుగంటుతున్న తన ప్రతిష్ఠను పెంపొందించుకోవాలని చూస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే తమిళ పులుల వద్ద రెండు వందల మంది ద్రవిడ కజగం కార్యకర్తలు శిక్షణ పొందినట్లు తెలుస్తోంది. ఇదే సంస్థ తమిళనాడులో వివిధ ద్రావిడ రాజకీయ పార్టీలకు చుక్కానివంటిది. మొదటి నుండి శ్రీలంక తమిళ తీవ్రవాదులు తమిళనాడులో స్థావరాలు ఏర్పరచుకున్నారు.

వీరికి అవసరమైన సైనిక శిక్షణను, ఆయుధాలను భారత గూఢచారి సంస్థలు అందించాయి. లష్కర్‌లో కేంద్రంలోని అధికార పార్టీ తమిళనాడులో తన రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి ఆ విధంగా వ్యవహరించింది.

ప్రస్తుతం శ్రీలంక భద్రతా దళాలకు-తమిళ పులులకు మధ్య జరుగుతున్న పోరాటంలో తమిళులు మత ప్రాతిపదికపై రెండు వర్గాలుగా చీలారు. శ్రీలంక పాకిస్తాన్‌ని సైనిక సహాయం అర్థించినట్లు వార్తలు వస్తున్నాయి. ఇదే నిజమయితే అది భారత భద్రతా వ్యవస్థపై అతి తీవ్రమైన ప్రభావం చూపడం తథ్యం. ఈ విషయాలన్నిటిని దృష్టిలో ఉంచుకునే శ్రీలంకలో తమిళ సమస్య పరిష్కారానికి భారత ప్రభుత్వం కృషి చేయాలి. ఇప్పటికే "ఎలో" నాయకుడు శరత్నం, "తుల్ఫ్" నాయకుడు అమృతలింగం ఇ.పి.ఆర్.ఎల్.ఎఫ్. నాయకుడు శ్రీ పద్మనాభ తదితరులను హత్య చేయడం ద్వారా ప్రజాస్వామ్యంలో తమకెంత నమ్మకమందో తమిళ పులులు చెల్లడించారు. 1987లో భారత-శ్రీలంక ఒప్పందానికి కట్టుబడి ఉండగలమని ప్రకటించి ఏ విధంగా వ్యవహరించిందీ కూడా మనకు తెలుసు. కరుణానిధి, తమిళ ప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వ్యవహరించడం అవసరం. అందులో కరుణానిధి విఫలమైతే రాష్ట్ర వ్యవహారంలో కేంద్రం జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలి. శ్రీలంక ప్రతిపాదించిన మైత్రి-సహకార ఒప్పందంపై వెంటనే చర్చలు ప్రారంభించబడాలి. అప్పుడే ఇరుదేశాల మధ్య చారిత్రకంగాను, సాంస్కృతికంగాను ఉన్న మైత్రి సుస్థిరమౌతుంది.

-ఎస్. శ్రీనివాసరావు

మంచిమాట

భూతముల ఉదయ క్షయములను గుర్తెరిగిన మనుజ నిని
సంతోష సౌఖ్యములు. వానికవియే అమృతము.

- ధమ్మపదము

హృద్రోగ చికిత్సలో 'గ్రయిండర్'

రోగాలతో చనిపోతున్న వారి సంఖ్యలో దాదాపు సగభాగం వరకు గుండెజబ్బుల వల్లే మరణిస్తున్నారని వైద్యశాస్త్ర పత్రికలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా ఈ రోగ నివారణకోసం వినియోగించే చికిత్సగా 'ఓపెన్ హార్ట్ సర్జరీ'నే ఎక్కువగా వినిపిస్తుంది. కానీ ప్రస్తుతం దానికి అవసరం లేకుండా అమెరికా వైద్యులు కొత్త ప్రక్రియలను కనుగొన్నారు. అమెరికాలోని మరణాలకు ప్రధాన కారణంగా తేల్చిన గుండెజబ్బుల (కరోనరీ హార్ట్ డిసీజ్) పై పోరాటంలో వారు అత్యాధునిక ఆయుధాలతో రెండురకాల ప్రక్రియలను కనుగొన్నారు.

మనిషి దేహంలోని సూక్ష్మమైన రక్తనాళంలో అవరోధం ఏర్పడినప్పుడు 'గ్రయిండర్' అనే పరికరాన్ని ఉపయోగించి రోగాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనగలుగుతున్నారు. అవరోధం ఏర్పడిన రక్తనాళంలోకి 'గ్రయిండర్' అనే సూక్ష్మాతి సూక్ష్మమైన ఈ డ్రిల్లింగ్ పరికరాన్ని ప్రవేశపెడతారు. ఇది సెకనుకు లక్ష 20 వేల సార్లు తన మట్టూ తాను తిరుగుతూ ఆ రక్తనాళంలో ముందుకు దూసుకు వెళ్ళి దానిలో ఏర్పడిన అవరోధాన్ని తొలగించి వేస్తుంది. అలాగే రక్తనాళం లోపల దాని గోడలమీద ఏర్పడిన క్రొవ్వుపొరలను ఒక లేజర్ కాంతి పుంజం కరిగించివేసి రక్తనాళంలోపల పూడుకుపోయిన ప్రవాహమార్గాన్ని తిరిగి వినాలం చేస్తుంది.

హృద్రోగ చికిత్సలో 'ఓపెన్ హార్ట్ సర్జరీ'తో పనిలేకుండా అమెరికాలో అమలుపరుస్తున్న 'బెలూన్ ఏంజియోప్లాస్టీ' ప్రక్రియకన్నా ఇది మరింత మంచి ఫలితాలను ఇస్తుందని వర్జీనియా యూనివర్శిటీకి చెంద

కడపజిల్లా జడ్జిగారి కోర్టులో

O.P.No. 217/90

ఎమ్.రామచంద్ర, తండ్రి గంగయ్య, రైల్వే ఒంటిమిట్ట — పిటిషనరు.

VS

Nil — రెస్పాండెంట్లు.

పబ్లిక్ నోటీసు

పిటిషనరు తన మైనరు చెల్లెలైన ఎమ్. కృష్ణకుమారికి తనను గార్డియన్‌గా నియమించమని కోరుతూ పై ఓ.పి. దాఖలు చేసుకొన్నాడు. అందుకు ఎవరికైనా ఆక్షేపణలున్న 20.7.90న పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేనంతట మీ పరోక్షమున ఉత్తరువు జారీ అయ్యబడును.

ఎస్.ఆర్.శ్రీరామమూర్తి, బి.ఎ.బి.ఎల్, పిటిషనరు అడ్వొకేటు

కడపసబార్డినేట్ జడ్జిగారి కోర్టులో

O.S.No. 180/89

కడపస్టేట్‌బ్యాంక్ మేనేజర్ వాది.

VS

చిలుమూరి కరుణారెడ్డి, S/o. ఈశ్వర రెడ్డి, చిలుమూరు కొత్తపల్లి, నల్లూరు(మం) కడపజిల్లా — ప్రతివాది.

నోటీసు

వాదికి ప్రతివాది రూ.26,710/-బాకీ వున్నందున పై దావా దాఖలు చేయడమైనది. ప్రతివాదికి ఆక్షేపణలున్న 19.7.90న ఉదయం 10.30 గంటలకు పైకోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేనంతట మీ పరోక్షమున డిక్రీ ఇవ్వబడును.

హెచ్.మల్లికార్జునరావు, బి.ఎ.బి.ఎల్, వాదివరం అడ్వొకేటు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్

టెండరుప్రకటన

నం.DB5/10/90 తేది:21-6-90

ఈ క్రింది వాటి కొరకు సీలువేసిన టెండరు కోరబడుచున్నది.

1.	నమూనాపేర్లు:MINERAL CESS పెద్దపల్లి మండల ప్రజాపరిషత్ రాగనైడ్ వద్ద ZPSS బిల్డింగ్ యొక్క మిగిలిన పనినిర్మాణం	
2.	అంచనాఖరీదు లక్షలలో	: 2.05
3.	కంట్రాక్టువ్యవధి	: L.S
4.	టెండరునమూనాలోధరావత్తుసొమ్ము	: రూ.3,075/-
5.	పనిపూర్తికినమయం	: 6 నెలలు
6.	టెండరుషెడ్యూలుఖరీదు(తిరిగి ఇవ్వబడదు)అమ్ముకంపన్నుచేరకుండా	: రూ.200/-
7.	హెడ్ ఆఫ్ అకౌంట్	: Major Head-8448 Deposit of Local Fund Minor Head: 109 Panchayat Body Fund 03 ZPP Funds 003 Engineering Fund Peddapally Division
8.	టెండరుషెడ్యూళ్ళ జారీ	: 3-8-90
9.	టెండరుషెడ్యూళ్ళ అప్పగింతకు ఆఖరుతేది	: 31-7-90
10.	టెండర్లుఅందుకోబడు ఆఖరుతేది	: 6-8-90మ.3.00గం.వరకు
11.	కంట్రాక్టుఅర్హత తరగతి	: క్రొత్తపెండింగులు ప్రకారం తరగతిIV
12.	వివరాలకు	: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్

DIPR No. 215/I/C2/90

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఇంధనములు,అడవులు,పరిసరాలు శాస్త్రసాంకేతికవిజ్ఞానశాఖ

భూసేకరణచట్టములోని సెక్షన్ 4(1)ముసాయిదాప్రకటన

జి.ఓ.ఆర్.టి.నెం.483 తేది:6-6-90

దిగువషెడ్యూలులో చెప్పబడిన భూమి అనంతపురం జిల్లా పరిగి మండలం, గెనవాల్లి గ్రామములో వున్నటువంటి ప్రజోపయోగ కార్యక్రమాలకు అనగా 3 తి.పి. సబ్‌స్టేషన్ నిర్మించుటకుగాను కావలసిన భూములుగా వున్నందున 1923 భూసేకరణ సవరణ చట్టము క్రింద సవరించబడ్డ 1894 భూసేకరణ చట్టము 1 సెక్షన్ 4(1) ప్రకారం సంబంధితులందరికీ నోటీసు ఇవ్వబడినది. మరియు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఇందు నిమిత్తమై హెచ్‌కొండ రెవెన్యూ డివిజనల్ అధికారి వారిని ఆయన నియమించి నందువారిని సదరు చట్టము సెక్షన్ 4(2)లో చెప్పబడ్డ అధికారులను వినియోగించుకోవలసినదిగా ఆదేశించినారు.

ఈ కేసు యొక్క ఆవశ్యకతను గుర్తించుతూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సదరు చట్టము సెక్షన్ 17 ఉపసెక్షన్ 4 క్రింద షెడ్యూలులో వివరించబడిన వుధాగా వున్న బంజరుభేదా పేర్కొన్న భూముల సేకరణకు చట్టములోని రిలోని అంశాలు వర్తించవని నిర్దేశించారు.

షెడ్యూలు

జిల్లా:అనంతపురం మండలం:పరిగి గ్రామం:కొడిగెనహళ్లి

భూమివివరణ పట్టాభూమిలేక మెట్టభూమిఖాతా నెం.రుపు.నెం.లేక సైమాయిషీ నెం.	పట్టాదారు పేరు	సేకరించవలసిన స్థలము సుమారుగా	పాగుభూమి లేక బంజరు
236-2 నర్కాదుబుక్కు	1.నారా మునెప్పగారిక్రిష్ణప్ప 2.నారా మునెప్పగారి లక్ష్మినారాయణప్ప 3.నారా మునెప్పగారి శ్రీరామప్ప, S/o. జి.మునెప్ప	1-70	బంజరు
251-2ఎ2 నర్కాదుబుక్కు	1.జి.క్రిష్టప్ప,S/o.జి.మునెప్ప 2.ఆర్.బోసిరెడ్డి,S/o.ఆర్.గంగిరెడ్డి 3.పి.శేషప్పలు,S/o.పి.చిన్నచెన్నారెడ్డి 4.పి.రామచంద్రారెడ్డి, S/o.టి.కొండారెడ్డి 5.టి.రామకృష్ణారెడ్డి, S/o.టి.కొండారెడ్డి 6.ఆర్.లక్ష్మిదేవి,W/o.ఆర్.బోసిరెడ్డి	0-40	బంజరు
	7.అల్లంలక్ష్మిదేవమ్మ, W/o.ఎ6.రామచంద్రారెడ్డి 8.పి.ప్రభాకర్ రెడ్డి,S/o.బొమ్మనరెడ్డి 9.ఎం.వెంకటేశ్వరరావు, S/o.సీతారామయ్య 10.జి.అనంతయ్య,S/o.సుబ్రహ్మణ్యం 11.కె.కుమార్ ప్రసాద్, S/o.కొనల్యాబాయి 12.పి.రామమంతరెడ్డి, S/o.నారాయణరెడ్డి 13.పి.వి.రమణమ్మ W/o.టి.రాముకృష్ణారెడ్డి 14.పి.పి.మహేంద్రదొంతి, S/o.డి.పెద్దయం	0-70 0-37	బంజరు బంజరు
	మొత్తం:3-17		

(సం) కె. సుందర్‌సింగ్
ప్రభుత్వఅదనపుకార్యదర్శి,
ఇంధనములు,అడవులు,
పరిసరములు,శాస్త్రసాంకేతిక
విజ్ఞానశాఖ.

DIPR R.O.No. 10-391/ANT/AD1/C1/87

పార్ట్‌టైం లెక్చరర్లను పర్మినెంట్ చేయాలి

అనంతపురం, జూలై4: రాష్ట్రంలో 2 వేల మంది పార్ట్‌టైం లెక్చరర్లు వివిధ కాలేజీలలో పనిచేస్తున్నారని, కొన్ని సంవత్సరాల నుంచీ పని చేస్తున్న వారిని శాశ్వత ప్రాతిపదిక మీద నియమించకపోవటం శోచనీయమని ప్రతిపక్ష కార్మిక నాయకులు శ్రీ డి.వి.ఎస్.ప్రసాద్ ఒక ప్రకటనలో విమర్శించారు. రాష్ట్రంలోని జూనియర్ కళాశాలలో కొన్ని వందల ఖాళీలు వుంటే వాటిని పూర్తి చేయకపోవటం బాధాకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు. వీరిని వెంటనే శాశ్వత ప్రాతిపదిక మీద నియమించవలసినదిగా శ్రీ ప్రసాద్ ప్రభుత్వానికీ, ఉన్నత విద్యాశాఖ మంత్రి శ్రీ తె.రోశయ్యకు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ముసాయిదా(ABSTRACT)

మోటార్‌వాహనాల చట్టం-1988-(ఎ) మంచిర్యాల-లక్సెట్టిపేట, (బి) లక్సెట్టిపేట-గుర్రావు, (సి) లక్సెట్టిపేట-జన్నారం

వగైరాల రూట్లకు సంబంధించి 1939 మోటారువాహనముల చట్టంలోని 68-సి సెక్షన్ క్రింద ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌చే రూపొందించబడి మరియు ప్రచురించబడిన రోడ్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీసుల నిర్వహణ-ఆంధ్రప్రదేశ్ గజిట్‌లో ప్రచురణకు ఆమోదించబడింది-ఉత్తర్వులజారీ.

ట్రాన్స్‌పోర్ట్, రోడ్స్ మరియు భవనాలు(TR-IV) డిపార్ట్‌మెంట్

జి.ఓ.ఎం.ఎస్.నెం.332 తేది:29-6-90

నోటిఫికేషన్

రాష్ట్ర రవాణా యూజమాన్య సంస్థచే రూపొందించబడి 22-4-1989న తేదిగల ఆంధ్రప్రదేశ్ గజిట్ యొక్క అసాధారణ ఇష్యు పార్టుIIయొక్క పేజీ నం.31లో ప్రచురించబడివున్న పథకాన్ని ప్రభుత్వం ఆమోదించివుండి, వివిధమైన ఆక్షేపణలుగాని, విజ్ఞప్తులుగాని దాఖలు కానందున ప్రభుత్వం ఈ పథకాన్ని కొన్ని మార్పులతో మోటార్ వాహనముల చట్టం 1988లోని సెక్షన్ 100(2) క్రింద ఆమోదించుటకు నిర్ణయించింది.

కనుక ఈ విధంగా ఆమోదించబడిన పథకం మోటారు వాహనాల చట్టం 1988 సెక్షన్ 100(3) క్రింద అవసరమైన ప్రకారం ఇందుమూలంగా ప్రచురించబడింది.

పథకం

1.	మార్గం(బయలుదేరుస్థలం గమ్యస్థానం, మార్గంలోని ముఖ్యస్టేషన్లు,మార్గం దూరం)	(ఎ) మంచిర్యాల-లక్సెట్టిపేట వయా హాజీపూర్ మరియు దోనబండ (36 కి. మీ.) (బి)లక్సెట్టిపేట-గుర్రావు వయా కొత్తూరు దొండపల్లి, లింగపూర్ (22 కి.మీ.) (సి) లక్సెట్టిపేట-జన్నారం వయా గూడెం, నంబాల, కొండాపూర్, ద్వారక, పెద్దపేట మరియు చిక్కన గూడెం మరియు లింగపూర్ (45 కి.మీ.)
2.	ప్రాంతము(మార్గములపేర్లు బయలుదేరుస్థలం, గమ్యస్థానం మరియు మార్గం మధ్యమున్న స్టేషన్లు మరియు మార్గదూరం)	-డిటో-
3.	టవున్ సర్వీస్ లేక మఫిసిల్ సర్వీస్ లేదా రెండుచేరి	టౌన్ సర్వీసు/స్టేజి క్యారేజ్
4.	ఇతరవ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ ప్రతిమార్గం నందు గరిష్ఠ లేక కనిష్ఠముగా నిర్వహించదలచిన వాహనముల సంఖ్య	ప్రతిపాదించబడిన మార్గము మీద స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్న ఇతర వ్యక్తులందరిని పూర్తిగా మినహాయించి మరియు ఈ క్రింద వివరించిన గమనికయందు తెలుపబడిన మేరకు తప్ప ప్రతిపాదించబడిన ఈ మార్గం మీద పూర్తిగా లేక పాక్షికముగా దాటిపోవునట్టి మార్గముల మీద స్టేజి క్యారేజ్ పర్మిట్లు పొందియున్న వారిని పూర్తిగా మినహాయించి ఈ క్రింద తెలుపబడిన సంఖ్యలో బస్సులు నడుపు ప్రతిపాదింపబడియున్నది
	ఎ) గరిష్ఠసంఖ్య	2
	బి) కనిష్ఠసంఖ్య	1
	సి) టైపు	సెలూన్
	డి) కెపాసిటీ	35-60 సీటింగ్ కెపాసిటీ
5)	ఇతరవ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ ఒక్కొక్క మార్గంలో నిర్వహించదలచిన గరిష్ఠ మరియు కనిష్ఠ ట్రిప్పుల సంఖ్య	ప్రతిపాదించబడిన మార్గము మీద స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్న ఇతర వ్యక్తులందరిని పూర్తిగా మినహాయించి మరియు ఈ క్రింది వివరించిన గమనికయందు తెలుపబడిన మేరకు తప్ప ప్రతిపాదించబడిన మార్గము మీద పూర్తిగా లేక పాక్షికంగా దాటిపోవునట్టి మార్గముల మీద స్టేజి క్యారేజ్ పర్మిట్లు పొందియున్న వారిని పూర్తిగా మినహాయించి ఈ క్రింద తెలుపబడిన సంఖ్యలో స్టేజి క్యారేజ్ రౌండ్ ట్రిప్పులు నడుపుటకు ప్రతిపాదింపబడినది.
		(ఎ) (బి) (సి) గరిష్ఠసంఖ్య 2 4 4 కనిష్ఠసంఖ్య 1 2 2
6.	సర్వీసుల సక్రమ నిర్వహణకు ప్రత్యేక సందర్భములలో నిర్వహించుటకు రిజర్వులో ఉంచబడు బస్సుల సంఖ్య	ఈ ప్రాంతంలో షెడ్యూలు సర్వీసుల నిర్వహణకు అవసరమగు మొత్తం బస్సుల సంఖ్యలో 10 శాతం రిజర్వు ఉంచబడును.
7.	వాహనములు నిలుపుటకు, మెయింటెనెన్స్, మరమ్మతులకు చేయుదలచిన ఏర్పాట్లు	ప్రస్తుతం ఉన్న మరియు ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. క్రొత్తగా నిర్మించే డిపోలయందు వాహనములు నిలుపుటకు నిర్వహణకు మరమ్మతులకు వసరులు ఉండగలవు.
8.	ప్రయాణీకుల వసతి సౌకర్యాలకు చేయదలచిన ఏర్పాట్లు	కూడలి ప్రాంతంలో బస్ స్టేషన్లు మరియు దారి ప్రక్కన షెల్టర్లు నిర్మించబడును. అదనంగా పేనవికాలములో ముఖ్యప్రదేశములలో మంచినీటి ఏర్పాట్లు చేయబడును.
9.	మార్గంలో గల స్టాండులు, పోట్టలందు బస్సు రాకపోకలు తెలియ పరుచు టైమ్‌టేబులు ప్రదర్శించబడు ఏర్పాట్లు	బస్సు స్టేషన్లు నిర్మించబడు ముఖ్య కూడలి ప్రాంతాలలో బస్‌ల రాకపోకలు తెలిపే బోర్డులు ఉంచబడును.
10.	ప్రయాణీకులతోపాటు సరుకులను కూడా తీసుకొనిపోవుటకు అనుమతించెదరా?	ప్రయాణీకులు వారి స్వంత లగేజీ తాకుండా వార్తాపత్రికల పార్సెల్లు మనుష్యుల వెంటరానటువంటి పార్సెల్లు పోస్టల్ మెయిల్ సంచులు అనుమతించబడును.
11.	రాష్ట్ర రవాణా సంస్థ ఇవ్వదలచిన ఇతర సమాచారం	---

గమనిక: ఈ పథకం ఈ క్రింద తెలిపిన వాటికి వర్తించదు.
1. రాష్ట్ర రవాణా యూజమాన్య సంస్థలకు.
2. టౌన్ సర్వీసు రూట్లకు సంబంధించి ప్రస్తుతం స్టేజ్ క్యారేజ్ పర్మిట్లు గల్గియున్నవారికి.
3. ప్రతిపాదించబడిన మార్గంలో 8 కి.మీ.లకు మించకుండా దాటిపోవునట్టి టౌన్ సర్వీసు రూట్లకు సంబంధించి భవిష్యత్‌లో స్టేజ్ క్యారేజ్ పర్మిట్లు పొందినవారికి.
4. ప్రకటించబడిన మార్గాన్ని దాటిపోయే అంతర్ రాష్ట్ర మార్గాలకు సంబంధించి ప్రస్తుతం స్టేజ్ క్యారేజ్ పర్మిట్లు పొందినవారికి.
5. దేవస్థానాలచే నిర్వహించబడే సర్వీసులకు.

(ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఉత్తర్వులతో మరియు వారి పేర్న)
లాల్ రోశెమ్,
జాయింట్ సెక్రటరీ టు గవర్నమెంట్.

DIPR No.242/Ad1/C2/90.

చెన్నా స్వస్థలంలోనే అభివృద్ధిగుండుసున్నా

ముఖ్యమంత్రి డా. ఎం.చెన్నారెడ్డి స్వస్థలమైనప్పటికీ తమ నియోజకవర్గంలో కొత్తగా ఎటువంటి అభివృద్ధి పథకాలు అమలు జరగడంలేదని లోగడ ప్రారంభమైన పథకాలు కూడా ఆగిపోతున్నాయని వికారాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీ పి.చంద్రశేఖర్ అన్నారు. వికారాబాద్ పట్టణంలో రైల్వే గేట్‌కు రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పురోగతిలో వుండగా ప్రభుత్వం ఆపివేసిందని చెప్పారు. పట్టణ నీటి సరఫరా స్కీము తమ వెంచే పథకం గత కూడా అంతే సంగతి అయిందని తెలిపారు.

ఈ రైల్వేగేట్ స్టేషన్‌కు సమీపంలో వున్నందువల్ల గేట్ వేస్తే ట్రాఫిక్ రద్దీ పెరిగిపోయి తిరిగి తొలగదానికి గంట రెండు గంటలు సమయం పడుతుందని అన్నారు. అందువల్ల గత ప్రభుత్వ హయాంలో ఈ వంతెన నిర్మాణం మంజూరైందని రాష్ట్ర ప్రభుత్వం 80 లక్షలు, కేంద్ర ప్రభుత్వం 50 లక్షలు ఇచ్చిందని అన్నారు. ఈ వంతెన రోడ్డు క్రైస్తవ మిషినరీ హాస్పిటల్ భూమిలో నుంచి వెళుతున్నందువల్ల అప్పుడు అభ్యంతరం తెలుపగా ప్రభుత్వం నిర్మాణం కొనసాగించిందని చెప్పారు. ఇప్పుడు వంతెనపని 75 శాతం పూర్తయిన దశలో క్రైస్తవ మిషినరీ అభ్యర్థనపై కొత్త ప్రభుత్వం నిర్మాణాన్ని ఆపివేసిందని అన్నారు. వాస్తవానికి ఈ మిషినరీ స్థలం ప్రభుత్వానిదని గత 40 ఏళ్లుగా వారు తమ ఆధీనంలో ఉంచుకున్నారని తెలిపారు.

కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత వారు ఫిర్యాదు చేస్తూ వక్కనే వున్న శ్రీ చంద్రబాబునాయుడు భూములకు ఇబ్బంది లేకుండా తమ స్థలంలో వంతెన రోడ్డును నిర్మిస్తున్నారని మిషినరీ అన్నప్రతివారు చెప్పారని అన్నారు. కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి రోడా మిస్త్రీ ప్రభుత్వంతో వారికి అనుకూలంగా స్టే ఇప్పించారని ఆరోపించారు. తాము ముఖ్యమంత్రిని కలుసుకొని శ్రీ చంద్రబాబునాయుడుకు నిజంగా అక్కడ భూమి ఉంటే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవచ్చునని చెప్పామని అన్నారు.

వికారాబాద్ నియోజకవర్గంలో ఏడు ఖండసారి చక్కెర ఫ్యాక్టరీలు ఉన్నాయని, రైతులకు మరింత ప్రోత్సాహక

రంగా ఉండేందుకు అక్కడ నిజాంషుగర్ ఫ్యాక్టరీ యూనిట్‌ను స్థాపించేందుకు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ ఎన్.టి.రామారావు హామీ ఇచ్చారని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి దృష్టిలో ఈ విషయం తెస్తే నిజాంషుగర్ ఫ్యాక్టరీ అందుకయ్యే ఆ వ్యయాన్ని భరించాలదని, ప్రైవేట్‌వారు ముందుకు వస్తే లైసెన్స్ ఇస్తామని అన్నట్లు తెలిపారు.

వికారాబాద్ పట్టణ జనాభా ముప్పై వేలు దాటేందని, ప్రస్తుతం ఉన్న నీటి సరఫరా వ్యవస్థను 10 వేల మందికి సరపడే విధంగా రూపొందించారని, స్తోమతను పెంచాలని ముఖ్యమంత్రిని కోరితే అవసరంలేదని అన్నట్లు శ్రీ చంద్రశేఖర్ చెప్పారు. స్థానిక డిగ్రీ కళాశాలలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను ప్రారంభించేందుకు గతంలో తాను చాలా ప్రయత్నాలు చేశానని తెలిపారు. అయితే వాస్తవం ఇదైతే ముఖ్యమంత్రి మాత్రం తను ఆ కోర్సులు అవసరంలేదని అన్నట్లు తనపై అభాండం వేశారని ఆయన పేర్కొన్నారు.

స్థానికంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు ముఠాలుగా చీలిపోయి తలా ఒక రకంగా ముఖ్యమంత్రికి చెబుతున్నందువల్ల తమ నియోజకవర్గంలో పనులు కుంటుపడుతున్నాయని ఆయన అన్నారు. డివినల్ హెడ్‌క్వార్టర్ అయినందువల్ల వికారాబాద్‌కు లోగడ తాము బస్సు డిపోను మంజూరు చేయించామని, అయితే దానిని ఈ సంవత్సరం చేపట్టవలసిన పనులనుంచి తొలగించారని చెప్పారు. పట్టణంలో బస్‌స్టాండ్‌ను తాము నిర్మించజేశామని, మూడు మండల కేంద్రాల భవనాల నిర్మాణాన్ని, 30 పడకల ఆస్పత్రి భవనాన్ని, కోటి రూపాయల వ్యయంతో జిల్లా విద్యాకేంద్రం భవనాన్ని పూర్తి చేశామని తెలిపారు.

నాలుగు హాస్టల్ భవనాల నిర్మాణాన్ని పూర్తి చేశామని, మోడల్ స్కూలుకు నీటి సరఫరా పథకాన్ని కల్పించామని చెప్పారు.

పారుపల్లి ఉత్సవాలు

విజయవాడ, జూలై4: "శిశు రేత్రి పశురేత్రి నేత్రి "గానరసం" ఫణిః" అన్నారు ఆర్యులు.

అట్టి సంగీతానికి ఎనలేని సేవలనొనరించిన "సంగీత సార్వభౌమ", సద్గురువర్యులు అయిన పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారి "39వ వార్షిక ఆరాధనోత్సవములు" వీనుల విందుగా అయిదు రోజులపాటు ఇటీవల జరిగాయి.

స్థానిక శివరామకృష్ణ క్షేత్రములో జరిగిన ఉత్సవాలలో ఔత్సాహిక కళాకారులు మొదలు ప్రఖ్యాత విద్వాంసులు వరకు పాల్గొని శ్రీవారి కటాక్షమును పొందారు.

శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు సొగసుగా (శ్రీరంజని) సింధుభైరవి (రూపదేవం), శహాన (గిరిజా నెలకొన్న), నాట (స్వామినాథ) రాగాలను, అందులోని అంశాలను వాయించి వినిపించిన తీరు అమంద ఆనందదాయకం.

నాదసుధాకర "శ్రీ అన్నవరపు రామస్వామి జననీ నినువినా (రీతిగౌళ), స్వరరాగ (శంకరాభరణము), బ్రహ్మకడిగిన పాదము (ముఖారి)లను రసవంతంగా తన వైలిన్ తంత్రులపై పలికించగా మూలాధార అన్నచోట నెరవుజేసి, స్వరకల్పన జేసిన తీరు వెస్ట్రిన్ మరియు జానపద రీతిలోను కూడా వినిపించిన తీరు ఒక వైరైటీ.

శ్రీ పి. మార్యారావు (ప్రభుత్వ కళాశాల, విజయవాడ) గానం శ్రీరావు నరా (కల్యాణి) కీర్తన పాడి, స్వరకల్పన జేసిన తీరు వీనుల విందు జేసింది.

ఇంకా సర్వశ్రీ యం. సుధాకర్ (వినరాదా, సభాపతికి, శ్రీమదాదిత్యాగరాజ), డి. వి. మోహన కృష్ణ (కమల దయానన బహుదారి), పాన్నవల్లి దుర్గాప్రసాదు (ప్రణమామ్యహం, దొరకునా), అరుణకుమార్ (మరుగేలరా, రారా రాజీవలోచన), సతీష్ (ఆనంద భైరవిలో బాల మురళీ కీర్తన)లు కాక శ్రీమతి జి. వి. భానుకుమారి (పరమపురుష, శ్రీ రమువర), డి. సుభద్ర (భవనుత-మోహన), శ్రీమతి పాన్నవల్లి రాజేశ్వరి (నాటవర్ణం, కన్నతల్లి-రాగమాలిక), కుమారి కె. ఎల్. వి. డి. లక్ష్మీదేవి-వీణ (భజన సేయవే-కల్యాణి, మహతిరాగంలో "గాయక సార్వభౌమ రామకృష్ణయ్య పంతులు"-వల్లవి శ్రీమతి కె. అన్నపూర్ణ-వీణ, (మనసులోన, కోరిన వరము లొసగు), కుమారి కె. జానకి-గాత్రం (షణ్ముఖ ప్రియులు వల్లవిలమువు, ధృతం ఒక నడక), కుమారి తులసి-గాత్రం (పరమపురుష, రామకథా సుధ) కుమారి యం. మాధవి-వీణ (వినాయక, మామదనదా, కంట చూడుమి)లు పాల్గొన్నారు.

వీరికి సర్వశ్రీ దండమూడి రామమోహనరావు, మహాదేవ లక్ష్మీనారాయణ

హోన్నూరప్ప పదవీ విరమణ

అనంతపురం, జూలై 4: జిల్లా సమాచార, పౌరసంబంధాలశాఖలో 35 సంవత్సరాలు పనిచేసి పదవీవిరమణ చేస్తున్న సందర్భంగా శ్రీ హోన్నూరప్పకు ఆ శాఖ ఉద్యోగులు వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు పౌరసంబంధ శాఖాధికారి శ్రీ బషీర్‌అహ్మద్ అధ్యక్షత వహించారు. సభలో శ్రీ నారాయణరెడ్డి, శ్రీ దుర్గన్న, శ్రీ పి.జి.నాయుడు తదితరులు ప్రసంగిస్తూ హోన్నూరప్ప సేవలను కొనియాడారు.

ఏజెంట్లు కావలెను

1991 బొమ్మల క్యాలెండర్లు, కీచెయిన్లు, స్టిక్కర్లకు ఆర్డర్లు సేకరించు ఏజంట్లు కావలెను. హెచ్చు కమీషన్, బోనస్.
SURESH CALENDARS
Post Box No. 230,
Sivakasi-626123.

కడపసబార్డినేట్ జడ్జిగారి కోర్టులో

O.S.No. 94/86

కె.ఎల్లారెడ్డి — పిటిషనరు

VS

1.పి.నరసింహులు, శంకరాపురం, చిన్నచౌక్(గ్రా),కడప(మం). 2.బి.పి.నాగేశ్వరరావు, శంకరాపురం, చిన్నచౌక్(గ్రా),కడప(మం). 3.ఎస్.రామయ్య, No.6/884, చిన్నచౌక్(గ్రా),కడప(మం). 4.ఎం.వెంకటశివారెడ్డి, రామనపల్లె, చెన్నూరు(మం). 5.ఎం.శంకరయ్య, మూనెవారిపల్లె, రాజంపేట(మం). — రెస్పాండెంట్లు.

పై దావాతో ప్రతివాదులుగా చేర్చుకోవలెనని కోరుచు పిటిషనరు దావా దాఖలు చేసినాడు. అందులకు మీతేమైన ఆక్షేపణలున్న 11.7.90న పై కోర్టులో తెలుపుకోవలెను. లేనిచో పరోక్షముగా తీర్మానించబడును.

ఎ.నరసింహారావు, బి.ఎ.బి.ఎల్., పిటిషనరు అడ్వొకేట్.

మండలప్రజాపరిషత్ కార్యాలయం::చండూరు

టెండరునోటీసు

నెం.286/90 తేది:30-6-1990

నల్లగొండ జిల్లా మండల ప్రజాపరిషత్, చండూరుకు 20 విద్యా కుట్టుమిషన్లు సప్లయిచేయుటకు సీల్డు టెండర్లు కోరడమైనది. తేది 6-7-90 రోజు టెండరు నమూనాఫారము రూ. 50/-లు మండల నిధికి చలానా ద్వారా చెల్లించి పొందవలయును. టెండర్లు 9-7-90 రోజు సాయంత్రం 3.00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రం 4.00 గంటలకు ఈ క్రింది అధికారిచే తీయబడును. ఎట్టి పరిస్థితిలోను ఈ క్రింది అధికారిచే టెండరు రద్దు చేయబడును. టెండరు సమ్మతి పొందినవారు 3 రోజులలో సప్లయిచేయవలయును.

మండల అభివృద్ధి అధికారి,
మండల ప్రజాపరిషత్,
చండూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ముసాయిదా(ABSTRACT)

మోటార్‌వాహనాల చట్టం-1988మంచిర్యాల-చెన్నూర్.

వగైరాల రూట్లకు సంబంధించి 1939 మోటారువాహనముల చట్టంలోని 68-సి సెక్షన్ క్రింద ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌చే రూపొందించబడి ప్రచురించబడిన రోడ్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీసుల నిర్వహణ-ఆంధ్రప్రదేశ్ గజిట్‌లో ప్రచురణకు ఆమోదించబడింది-ఉత్తర్వులజారీ.

ట్రాన్స్‌పోర్ట్, రోడ్స్ మరియు భవనాలు(TR-IV) డిపార్ట్‌మెంట్

జి.ఓ.ఎం.ఎస్.నెం.330 తేది:29-6-90

నోటిఫికేషన్

రాష్ట్ర రవాణా యూజమాన్య సంస్థచే రూపొందించబడి 22-4-1989నతేదీగల ఆంధ్రప్రదేశ్ గజిట్ యొక్క అసాధారణ ఇష్యు పార్టుIIయొక్క పేజీ నం. 28 లో ప్రచురించబడివున్న పథకాన్ని ప్రభుత్వం ఆమోదించివుండి, వివిధమైన ఆక్షేపణలుగాని, విజ్ఞప్తులుగాని దాఖలు కానందున ప్రభుత్వం ఈ పథకాన్ని కొన్ని మార్పులతో మోటారు వాహనముల చట్టం 1988లోని సెక్షన్ 100(2) క్రింద ఆమోదించుటకు నిర్ణయించింది.

కనుక ఈ విధంగా ఆమోదించబడిన పథకం మోటారు వాహనాల చట్టం 1988 సెక్షన్ 100(3) క్రింద అవసరమైన ప్రకారం ఇందుమూలంగా ప్రచురించబడింది.

పథకం

1.	మార్గం(బయలుదేరుస్థలం గమ్యస్థానం, మార్గంలోని ముఖ్యస్టేషన్లు,మార్గం దూరం)	మంచిర్యాల-చెన్నూర్ వయా జైపూర్, పెద్దపల్లి, గంగిపల్లి, షెట్‌పల్లి, కుందారం మరియు భీమారం, క్రాస్ రోడ్స్ (70 కి.మీ.)
2.	ప్రాంతము(మార్గములపేర్లు బయలుదేరుస్థలం, గమ్యస్థానం మరియు మార్గం మధ్యమున్న స్టేషన్లు మరియు మార్గదూరం	-డిటో-
3.	టవున్ సర్వీస్ లేక మఫిసిల్ సర్వీస్ లేదా రెండుచేరి	మఫిసిల్ సర్వీసు/ స్టేజి క్యారేజి
4.	ఇతరవ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ ప్రతిమార్గం నందు గరిష్ఠ లేక కనిష్ఠముగా నిర్వహించదలచిన వాహనముల సంఖ్య	ప్రతిపాదించబడిన మార్గము మీద స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్న ఇతర వ్యక్తులను అందరిని తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ ప్రతిమార్గం నందు గరిష్ఠ లేక కనిష్ఠముగా నిర్వహించదలచిన వాహనముల సంఖ్య క్రింద వివరించిన గమనికయందు తెలుపబడిన మేరకు తప్ప ప్రతిపాదించబడిన ఈ మార్గం మీద పూర్తిగా లేక పాక్షికముగా దాటిపోవునట్టి మార్గముల మీద స్టేజి క్యారేజ్ పర్మిట్లు పొందియున్న వారిని పూర్తిగా మినహాయించి ఈ క్రింద తెలుపబడిన సంఖ్యలో బస్సులు నడుపు ప్రతిపాదింపబడియున్నది
	ఎ) గరిష్ఠసంఖ్య	2
	బి) కనిష్ఠసంఖ్య	1
	సి) టైపు	సెలూన్
	డి) కెపాసిటీ	35-60సీటింగ్ కెపాసిటీ
5)	ఇతరవ్యక్తులను పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతర విధములుగా తొలగించి రాష్ట్ర రవాణా సంస్థ ఒక్కొక్క మార్గంలో నిర్వహించదలచిన గరిష్ఠ మరియు కనిష్ఠ ట్రిప్పుల సంఖ్య	ప్రతిపాదించబడిన మార్గము మీద స్టేజి క్యారేజి పర్మిట్లు పొందియున్న ఇతర వ్యక్తులందరిని పూర్తిగా మినహాయించి మరియు ఈ క్రింది వివరించిన గమనికయందు తెలుపబడిన మేరకు తప్ప ప్రతిపాదించబడిన మార్గము మీద పూర్తిగా లేక పాక్షికంగా దాటిపోవునట్టిట మార్గముల మీద స్టేజి క్యారేజ్ పర్మిట్లు పొంద

ఆనందపయోధిలో అర్జెంటీనా

బ్యూనస్‌ఎయిర్స్, జూలై 4: అర్జెంటీనా మనవిజయాన్ని అర్జెంటీనా అభిమానులు, దేశక్రీడాభిమానులు భారీఎత్తున పంచుకున్నారు.

ఇటలీపై అర్జెంటీనా 4-3 స్కోర్‌తో గెలుపొందిన కొన్నిక్షణాల్లోనే అభిమానులు వీధులలో ఆనందోత్సాహాలతో తెండాలు ఊపుతూ నాట్యంచేశారు. ట్రాఫిక్‌కు విపరీతమైన అంతరాయం కల్గింది. బస్సులు, కార్ల హారన్‌లతో పాటు అర్జెంటీనా, అర్జెంటీనా అనే అభిమానుల కేకలతో నగరమంతా ప్రతిధ్వనించింది. టపాసులు, తారాజువ్వల తళుకులతో నగరమంతా కళకళలాడింది.

అర్జెంటీనా అధ్యక్షుడు కార్లోస్ మెనెమ్ తమ జట్టుకు శుభాకాక్షలందజేశారు. "ఫైనల్‌పోటీలో ఏం జరుగుతుందనేది వేరే విషయం. వారు తిరిగివచ్చేటప్పుడు మేం వారిని హీరోలుగా మాత్రమే భావిస్తాం. మనస్వాగతం అందజేస్తాం" అని ఆయన ఆనందోత్సాహాలమధ్య పేర్కొన్నారు.

ఈ పోటీలో అర్జెంటీనా సూపర్ స్టార్ డిగోమారడోనా అత్యద్భుతంగా ఆడి విజయసారథి అయ్యాడు. జార్జి బురుచెగా కూడా గొప్పగా ఆడి మారడోనాకు మంచి సహకారాన్ని అందించాడు. అర్జెంటీనా గనుక ఛాంపియన్ కాగలిగితే ఫుట్‌బాల్ ప్రపంచకప్‌లో రెండుసార్లు విజేతలు అయిన ఇటలీ, బ్రెజిల్‌ల సరసన స్థానం సంపాదించగలుగుతుంది. 1934-38 సంవత్సరాలలో ఇటలీ, 1958-62 సంవత్సరాలలో బ్రెజిల్‌లు ఈ ఛాంపియన్‌షిప్‌ను సాధించాయి.

అర్జెంటీనా జట్టు తిరిగి తమ సైపు ద్యాన్ని అందుకున్నదని మారడోనా అన్నాడు.

"మేం బ్రెజిల్ పై గెలుపొందడం ఒక అద్భుతం అయితే, ఇటలీపై మాత్రం మేం అద్భుతంగా పోరాడి గెలుపొందాం. ఇటలీ ఈ విజయానికి ఎంత అర్హమైనదో మేము అంతే అర్హులం. విజయం మమ్ములను వరించింది" అని మారడోనా వ్యాఖ్యానించాడు.

"1986లో మేం ఆడిన అన్ని పోటీలలోను గెలుపొందాం. అయితే ఈ సారి ఎంతో శ్రమ పడవలసివచ్చింది. ఇప్పటికి దారిలో పడ్డాం. బహుశా ఇది ప్రపంచకప్‌లో నేను ఆడడం చివరిసారి కావచ్చు. అందుకే నాశారీరిక బాధాలను లెక్కచేయకుండా నా సర్వశక్తులు ఒడ్డి పోరాడుతున్నాను" అని మారడోనా తెలిపాడు.

ప్రపంచకప్‌లో రెండవసారి ఒక జట్టును గెలిపించిన ఘనత కోసం తపిస్తున్న అర్జెంటీనా కోచ్ బిలార్డ్ మాట్లాడుతూ తమ జట్టు క్రమక్రమంగా పుంజుకుంటున్నదని, మొదటిపోటీలో కామెరూన్ చేతిలో పరాజయం పాలైన తమ జట్టు గణనీయమైన ప్రతిభ కనబరుస్తూ వచ్చిందని ఆయన తమ జట్టును అభినందించాడు.

అయితే ఇటలీ జట్టు మాత్రం ఈ పరాజయంతో కృంగిపోయింది. పోటీ ముగిసిన వెంటనే ఇటలీ ఆటగాళ్ళు కన్నీళ్లతో ఎక్కడివారక్కడ కూలబడిపోయారు. "ఇతర దేశాలలో ఫుట్‌బాల్ కేవలం ఒక ఆట మాత్రమే. అయితే ఇటలీలో మాత్రం ఫుట్ బాల్ మనుషులకు సంబంధించిన ఒక అవిభక్తమైన భావం. నేనెంతబాధపడుతున్నానో చెప్పలేను"అని రోమ్‌కుచెందిన ఎమిలియానో మారి పేర్కొన్నాడు.

ఈ పోటీకి ముందు అభిమానులతో కిలకిలలాడిన రోమ్‌నగవీధులు దుఃఖసాగరంలో మునిగిపోయాయి. తెండాలు వూపుతూ, ఈలలు వేస్తూ ఎంతో సందడిగా వుండే రోమ్ నగరం నిద్రాణంగా మారిపోయింది.

"ఇటలీ జట్టు ఇలా పరాజయం పాలవవలసిందికాదు. ఇంకా ఎంతో చేయవలసి ఉంది. అయితే అదే సోకర్ మేం అన్ని విధాల చక్కగా ఆడాం. అయితే పెనాల్టీ షూట్‌లో మాత్రం విఫలమయ్యాం. ఈ విషయాన్ని ఇంకా నేను నమ్మలేకపోతున్నాను" అని ఇటలీ జట్టుకోచ్ విసిని సజలనయనాలతో అన్నాడు.

కాంగ్రెస్‌కుచేటుకాలం

(1వ పేజీ తరువాయి)

ఆయన చెప్పారు.డాక్టర్ చెన్నారెడ్డి తిరిగి వచ్చాక పరిస్థితులను చక్కదిద్దగలరన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

నక్సలిజంపై బెడిసికొట్టిన ప్రయోగం

నక్సలిజంపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయోగం బెడిసికొట్టినదని డాక్టర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

ఈ సమావేశంలో ఆయన ప్రధానంగా నక్సలిజం, టెర్రరిజంలపైనే తన ప్రసంగాన్ని కేంద్రీకరించారు. నక్సలిజాన్ని కఠినంగా అణచివేయాలని ప్రభుత్వానికి ప్రజల రక్షణ ముఖ్యమని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని నక్సలైట్లు బాగా వినియోగించుకున్నారు. కార్యకర్తలను పెంచుకొని ఆయుధాలను సమీకరించుకొని విధ్వంసాలు, విరాళాలు వసూలు చేయడానికి వీలుపడిందని డాక్టర్ రెడ్డి అన్నారు.

సమస్యలకు నక్సలిజం పరిష్కారంకాదని ఒక వేళ పరిష్కరిస్తే 'నక్సలిజం జిందాబాద్' అని అనవచ్చునని ఆయన అన్నారు.

రాష్ట్రంలో భూసంస్కరణలు సమర్థవంతంగా అమలు జరిగాయని, ఇంకా దొంగతనంగా, అక్రమంగా అధికభూములు కలిగిన వారి నుంచి వాటిని స్వాధీనం చేసుకోవడానికి కృషి జరుగుతుందని ఆయన చెప్పారు.

చట్టానికి లోబడి భూములు కలిగి ఉన్నవారిని సైతం నక్సలైట్లు బెదిరించి వాటిని ఇతరులకు పంచేట్లు చేయడం తగదని, భూపరిమితి ఇంకా తగ్గాలి అనుకుంటే ప్రజలలో ప్రచారం చేసి 'బ్యాలెట్' ద్వారా ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోవచ్చునని ఆయన అన్నారు.

తాము చెప్పిందే న్యాయం అంటూ ప్రజాకోర్టులు నిర్వహించే నక్సలైట్ల వైఖరిని, విధానాన్ని సభ్యసమాజం గర్హించాలని ఆయన చెప్పారు.

పార్టీలు సమాలు చేసే విరాళాలతో నక్సలైట్ల విరాళాలను పోల్చరాదని రాజకీయ పార్టీలు ఎ.కె. 47 రైఫిళ్ళతో బలవంతంగా వసూళ్ళు చేయడం లేదని ఆయన అన్నారు.

నక్సలైట్లను గూర్చి ప్రజాప్రతినిధులు కూడా గట్టిగా మాట్లాడే స్థితిలేదని అసెంబ్లీలో మాట్లాడి బయటకు వస్తే పరిస్థితి కూడా దాదాపు క్షేమంగా వేళ్ళేస్థితిలేదని, ఆ మధ్య తెలుగు దేశం శాసన సభ్యుడు ఒకరు వాపోయారని డా. వై ఎస్. అన్నారు.

శాంతిప్రదర్శనలు ప్రధానమని, డా. చెన్నారెడ్డి ఆరోగ్యం కంటె కూడా ప్రజల ఆరోగ్యం ముఖ్యమని, పరిస్థితిని చూస్తూ ఊరుకుంటే శ్రీలంక ఎల్.టి.టి.ఇ. వారి స్థితి ఇక్కడ వచ్చే స్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

నిరుద్యోగం పెనుభూతమై కూర్చున్నదని ఎన్నో వనరులు వుండీ కూడా ఈ సమస్యను పరిష్కరించలేక పోవడం తలవంపులు తెచ్చే విషయమని అందువల్లనే నిరుద్యోగులు, 'అన్న' లతో చేతులు కలుపుతున్నారని ఆయన అన్నారు.

ప్రభుత్వం, రాజకీయపరంగా పాలనాపరంగా నక్సలిజం అదుపునకు చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా నక్సలైట్ల కార్యకలాపాలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని మలచుకుని ప్రజలను కలుపుకునిపోవాలని డా. రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో పరిస్థితి మెరుగుపడిందా అధ్వాన్నమైందా అన్నది తాను వేరే చెప్పనవసరం లేదని అందరికీ తెలుసునని ఆయన అన్నారు. నక్సలైట్లు జరుపుతున్న హింసాకాండను ఎట్లా సమర్థించుకుంటారని ఆయన ప్రశ్నించారు.

నక్సలైట్లు హింసను విడనాడితే ప్రభుత్వాలు కూడా అటువంటి చర్యలకు పాల్పడవలసిన పనిలేదని నక్సలైట్లు ఆయుధాలు విసర్జించి జనజీవన స్రవంతికి రావాలని ఆయన అన్నారు. ప్రజలను రక్షించడం ప్రభుత్వం బాధ్యత అని ఆ ప్రాథమిక బాధ్యత నిర్వహణలో ఎటువంటి రాజీపడ్డారాదని డా. వై.ఎస్. స్పష్టం చేసారు.

14 లక్షల ఎకరాల మిగులు భూములను ఈ రాష్ట్రంలో పేదలకు పంచారని అంటూ చట్ట పరిధికిలోబడి సమస్యలు పరిష్కరించుకునేందుకు ముందుకు రావచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీ యం. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

పక్కలోబల్లెం

(1వ పేజీ తరువాయి)

కార్మికులకు ఉపాధి కల్పించే వ్యవసాయ ప్రాతిపదిక పరిశ్రమలే మనకు శరణ్యం".

"పెరిస్రోయ్ గ్లాస్నోస్‌లు, దానిపై రాజ్యసభ సంయుక్త సమావేశం, పార్టీ వివరణలను గురించి ప్రశ్నించగా ఉపప్రధాని ఇచ్చిన సమాధానాలు అసంతృప్తికరంగా వున్నాయి.

"పెరిస్రోయ్ గ్లాస్నోస్‌లో కొత్త ఏమున్నదట. నైతిక రాజకీయాలను గురించి మాట్లాడేదంతా పరమచెత్త అని ఇదివరకే చెప్పాను. నా సంగతే తీసుకుందాం. నేనెవ్వరు, ఇక్కడ, బెంగుళూరులో వున్నాను. నేనిక్కడ ఏమి చేస్తున్నాను, ఎక్కడికి వెళుతున్నాను అన్న విషయాలను ప్రధానమంత్రి ఎప్పటికప్పుడు కనిపెడుతూనే వుంటారు. అది సహజం. ఈపాటి కనిపెట్టలేకపోతే అతడేం ప్రధానమంత్రి. రాజకీయాలలో నైతిక విలువలని పిలువబడినవి ఏవీ లేవు. నైతిక కారణాలపై రాజీనామా చేయమని శ్రీ హెగ్డేను ఎవరడిగారట? నేను ఆయన రాజీనామాను డిమాండ్ చేయలేదే. రాజ్యసభ సబ్జెక్టివ్ కమిటీ వివేచికపై నేనెందుకు వ్యాఖ్యానించాలట. మీరు జర్నలిస్టులు. ఆ వివేచికలో ఏముందో మీకు తెలుసు. మీ తీర్పు మీది. నన్నెందుకడుగుతారు".

"రాజీనామా వ్యవహారం హెగ్డే అంతరాత్మకు ఒదిలేశామని అన్నారు కదా, ఇప్పుడు ఆయనతో సర్దుబాటు చేసుకున్నారా ఏమిటి" అని ప్రశ్నించగా శ్రీ దేవీలాల్ "మీ మాటలు నాన్‌సెంట్ ఎందుకు పలికిస్తారు. స్టేట్ మెంట్లద్వారా నా అభిప్రాయాలు అందరికీ తెలియజేశాను" అన్నారు.

ఉపప్రధాని తాజాగా వెల్లడించిన ఈ అభిప్రాయాలను పరిశీలిస్తే ఆయన శ్రీ హెగ్డేతోగానీ, నైతిక రాజకీయాలు ప్రవచించే ప్రధానమంత్రితోగాని రాజీపడే మాటలను కనిపించడంలేదు.

బెంగుళూరులోని ఉపప్రధాని కార్యకలాపాలపై ప్రధానమంత్రి నిమా వేశారా లేదా. నిమా వేయటం నైతిక రాజకీయమా. నిమా వేయనివాడు ఏ రకం ప్రధానమంత్రి? ఉపప్రధాని ఒక్కసారిగా అనేక భర్మమూర్ఖాలను, రాజనీతి మార్గాలమా ప్రస్తావించటంతోపాటు ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని, ఎగుమతి దిగుమతి విధానాన్ని విశేషంగా విమర్శించడంతో ప్రధానిపై బహిముఖ దండయాత్రకు రంగాన్ని సిద్ధంచేసుకుంటున్నట్లు కనిపిస్తున్నది.

"హర్యానా మంత్రివర్గంలోని రైతుసభ్యులందరూ కలిసి మిమ్మల్ని తమ నాయకుడుగా ఎన్నుకుంటే, మీరు అంగీకరిస్తారా" అని ప్రశ్నించగా శ్రీ దేవీలాల్ "అదంతా అయితే గియితే మాట. ఈ దశలో ఆ ప్రశ్నకు సమాధానం చెప్పను" అన్నారు.

గీత కార్మికుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 4: రాష్ట్రంలో ఇటీవలి తుఫానుకు దెబ్బతిన్న ప్రాంతాలలో గీత కార్మికులకు విధించే చెట్టు పన్నును, అడ్డపన్నును మాఫీ చేయాలనీ, తుఫాన్‌కు దెబ్బతిన్న గీత చెట్లకు బదులుగా ప్రత్యామ్నాయ పర్యాట్లు చేయాలనీ రాష్ట్ర గీత కార్మికుల సంక్షేమ సంఘం సన్నాహక కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ సోముల ఎల్లాగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బుధవారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ గత ప్రభుత్వం గీత పారిశ్రామికుల యెడల తీసుకున్న వ్యతిరేక నిర్ణయాలను రద్దు చేసి, ప్రస్తుతం అమలులోవున్న లోపభూయిష్టమైన ఎత్తైజ్ చట్టాన్ని సమూలంగా సవరించి, న్యాయమైన నవీన సమగ్ర చట్టాన్ని రూపొందించాలని శ్రీ ఎల్లాగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.

రాష్ట్రంలో వేలం వేసిన కల్లు దుకాణముల చెట్లను గీసే గీత కార్మికులకు ప్రస్తుతం నిర్ణయించిన కనీసవేతనాలు చాలా తక్కువనీ, తాడి చెట్లను గీసే వారికి రూ. 1200, ఈత చెట్లను గీసే వారికి వెయ్యి రూపాయలుగాను పెంచాలని రాష్ట్ర కల్లుగీత పారిశ్రామికుల సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శి లింగాల గోవర్ధన్‌గౌడ్ కోరారు. గీత పారిశ్రామికులు తమ వృత్తి నిర్వహణలో ప్రమాదానికి గురైనప్పుడు ప్రభుత్వపరంగా ఇచ్చే నష్టపరిహారాన్ని రూ. 10 వేల నుండి రూ. 25 వేలకు పెంచాలని రంగారెడ్డి జిల్లా గీత కార్మిక సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ అంజయ్య గౌడ్ డిమాండ్ చేశారు. ఎంతో ప్రమాదకరమైన కల్లుగీత కార్మికులకు "గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీమ్"ను అమలు చేయాలని అఖిలభారత కల్లుగీత పనివారల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ బండి నర్సాగౌడ్ కోరారు.

ప్రతి ఎత్తైజ్ సర్కిల్‌నుండి ఒక గీత పారిశ్రామికుడ్ ప్రతినిధిని తీసుకుని జిల్లా స్థాయిలో అబ్కారీ సంఘాన్ని నిర్మాణం చేసినట్లయితే అబ్కారీ అధికారుల అవినీతిని కాస్తయినా అరికట్టవచ్చని వారు భావించారు.

మత్స్య, నేత పరిశ్రమల కార్మికులకు ఒక్కరూపాయల నివేశం అందించే ప్రభుత్వం, గీత కార్మికులను మాత్రం నిర్లక్ష్యం చేయటం దురదృష్టకరమని ఈ నాయకులు తెలిపారు. తమ కోర్కెల సాధనకు ప్రభుత్వానికి రెండు వారాల గడువు ఇచ్చామనీ, లేనిపక్షంలో సచివాలయం ముందు ప్రత్యక్ష చర్యలకు దిగుతామనీ ఈ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

'ముఠా'వాదులకు రాజీవ్ హెచ్చరిక

జైపూర్, జూలై 4: కాంగ్రెస్(ఐ) సంస్థలో ముఠాతత్వంపై కఠినచర్యలు తీసుకుంటామని పార్టీ అధ్యక్షులు శ్రీ రాజీవ్‌గాంధీ కార్యకర్తలను హెచ్చరించారు.

ఆయన ఇక్కడ పార్టీ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ పార్టీలో "నవర్ ప్రోకర్లు" లేకుండా చూస్తామనీ, ఏమైనా వారే త్వరలో సంస్థాగత ఎన్నికలు జరుగుతాయని చెప్పారు.

అధికారులనిర్లక్ష్యంతో అవస్థలుపడుతున్న విద్యుత్ కార్మికులు

రాజమండ్రి, జూలై 4: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్‌బోర్డులో పనిచేయుచున్న క్యాజువల్ లేబరును స్థానిక ఎ.పి.ఎస్.ఇ.బి--"ఎ" మరియు "బి" థర్మల్‌స్టేషన్ అధికారుల నిర్లక్ష్యంమూలంగా తీవ్రమనస్తాపానికి గురైన ఉదంతం ఒకటి తెలియవచ్చింది.

1976 నుండి 1981 వరకు విద్యుత్ బోర్డులో పనిచేసిన క్యాజువల్ లేబరును పర్మినెంట్ చేయాలని కార్మికసంఘాలు చేసే పోరాటఫలితంగా 1988లో కార్మికులను పర్మినెంటుచేయాలని రాష్ట్ర విద్యుత్‌బోర్డు నిర్ణయించింది. వెంటనే రాష్ట్రంలోని అన్ని విద్యుత్‌బోర్డు డివిజన్‌లలో పనిచేస్తున్న కార్మికులనందరిని పర్మినెంటు చేయడం కూడా జరిగింది. కాని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్‌బోర్డుకు సంబంధించిన ఎ మరియు బి థర్మల్‌స్టేషన్‌లలోని క్యాజువల్ లేబరును మాత్రం ఇంతవరకు పర్మినెంట్ చేసుకోకపోవడం శోచనీయం. 1976 నుండి 81 వరకు పనిచేసిన క్యాజువల్ లేబర్లు ఈ స్టేషనులలో దాదాపు రెండువందల మంది క్యాజువల్ లేబర్ అధికారులని నిర్లక్ష్యం, రెడ్‌టేపిజం మూలంగా క్యాజువల్ లేబరు పూర్తి వివరాలను బోర్డు కేంద్ర కార్యాలయానికి పంపించనందు వలన ఉద్యోగులు తీవ్రమనస్తాపానికి గురౌతున్నారు.

విద్యుత్‌బోర్డు కార్మికసంఘాలు శ్రద్ధ చూపించి తోటికార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని లేనిపక్షంలో మౌనప్రదర్శన, ఆమరణనిరాహారదీక్షలకు పూనుకుంటామని రెండువందలమంది ఎక్స్‌క్యాజువల్ లేబర్లు అధికారులను హెచ్చరించారు.

పట్టాలు తప్పిన గూడ్స్ వ్యాగన్

హాజీపూర్, జూలై 4: హాజీపూర్-కుస్‌గోల్ స్టేషన్ల మధ్య ఒక గూడ్స్ వ్యాగన్ పట్టా తప్పడంతో రైళ్ల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. దక్షిణ మధ్యరైల్వే గుంతకల్ డివిజన్‌లో బుధవారం ఈ ప్రమాదం జరిగింది.

అమరావతి ఎక్స్ ప్రెస్‌తో సహా అనేక రైళ్లకు ఆటంకం ఏర్పడిందని అధికార ప్రతినిధి ఒకరు వివరించారు. ఈ రైలును అన్వర్‌లో నిలిపివేశారు. రైళ్ల రాకపోకలు పునరుద్ధరించడానికి చర్యలు చేపట్టారు.

లాంచీమునక

ఢాకా, జూలై 4: బంగ్లాదేశ్ మధ్య ప్రాంతంలో బ్రహ్మపుత్రా నదిలో మంగళవారం ఒక లాంచి మునిగిపోవడంతో 45 మంది జాడ తెలియకుండా పోయింది.

వారాంతపు సెలవులు గడపడానికి ప్రయాణీకులను తీసుకువెడుతుండగా ఈ దుర్ఘటన జరిగింది.

భారీఎత్తునఆయుధాలుస్వాధీనం

చండీఘర్, జూలై 4: పంజాబ్‌లో గతరాత్రి నుండి 10 మంది నిహంతులయ్యారు. చనిపోయిన వారిలో ఒక సైనికుడు, ఇద్దరు తీవ్రవాదులు వున్నారు. ఆరుగురు తీవ్రవాదులను అరెస్టు చేశారు.

మట్టేవాల్ గ్రామంలో వేదప్రకాశ్ అనే ఉద్యోగిని తీవ్రవాదులు కాల్చి చంపారు. మనక్షే గ్రామంలో తీవ్రవాదులకు, భద్రతాదళ సిబ్బందికి మధ్య జరిగిన కాల్పులలో యిద్దరు బాలురు చనిపోయారు. అక్కడి నుండి తీవ్రవాదులు తప్పించుకుపోయారు. అక్కడ రెండు రాకెట్లు, ఒక పిస్టల్, ఒక చేతి బాంబు, నాలుగు చిన్న రాకెట్లు 300 తూటాలు, 5 కె.జి.ల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు చెప్పారు.

పంజాబ్ కాందిశీకుల నిరసన ఉరేగింపు

న్యూఢిల్లీ, జూలై 4: తమకు హామీ యిచ్చినప్పటికీ రాజధానిలో పనితి చూపలేక పోయినందుకు నిరసనగా ఈనెల 7వ యిక్కడి పంజాబ్ కాందిశీకులు రాష్ట్రపతి భవన్‌కు ఊరేగింపు జరుపుతారు.

ఈ ఊరేగింపుకు నాయకత్వం వహించే అఖిల భారత శివసేన అధ్యక్షుడు శ్రీ సురేందర్ కుమార్ బిల్లా ఏలేకరులతో మాట్లాడుతూ పంజాబీ పంజాబీ నిర్వాసితులు లోట్‌క్లబ్ లాన్స్‌లో ఎలాంటి ఆచ్ఛాదనలేకుండా బస చేస్తున్నారనీ, పంజాబ్‌నుండి వచ్చిన 11,400 కుటుంబాలలో 5,500 కుటుంబాలకు మాత్రం నెలకు రు. 1000 ల చొప్పున ఢిల్లీ పాలనాధికారులు గ్రాంటు యిచ్చారనీ, వారిలో కొద్ది మందికి మాత్రం వివిధ శిబిరాలలో ఆచ్ఛాదన కల్పించారని అన్నారు.

నిర్వాసితులకు తగిన ఆచ్ఛాదనను మూడునెలలోగా కల్పించాలని సుప్రీం కోర్టు మార్చి 27 న యిచ్చిన ఆదేశాలను ఢిల్లీ పాలకులు పెడచెవిన పెట్టారని శ్రీ బిల్లా ఆరోపించారు.

భక్తితో బక్రీద్

బొంబాయి, జూలై 4: బక్రీ-ఈద్ పండుగను ముస్లిమ్ సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. నగరంలోని జోగిశ్వరి, కుర్ల, బంద్రా, మహిమ్ తదితర ప్రాంతాలలో వున్న మసీదులలో నమాజ్‌లుచేశారు. బంధువులకు, తోటి హిందూ సోదరులకు ప్రేమ పూరితమైన ఆలింగనలతో శుభాకాంక్షలు అందుకున్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, బక్రీ-ఈద్ సందర్భంగా బుధవారం నాడు కార్యాలయాలకు, బ్యాంకులకు శెలవు ప్రకటించాయి.

బక్రీ-ఈద్ పండుగ సందర్భంగా, బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజ్ కార్యాలయం, పత్తి, నూనె గింజల, జనపనార ప్రధాన మార్కెట్లకు అధికారక శెలవు ప్రకటించారు.

ఎస్.బి.ఐశాఖలోడిపాజిట్‌డబ్బుగల్లంతు

నంద్యాల, జూలై 4: నంద్యాల పట్టణంలోని స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రధాన శాఖలో ఒక వ్యక్తికి సంబంధించిన ఫిక్స్‌డ్ డిపాజిట్ డబ్బు తస్కరించిన సంగతి వెలుగులోకి వచ్చింది.

శ్రీమతి వర్జవమ్మ స్టేట్‌బ్యాంకు శాఖలో 1984లో 7 వేల రూపాయలు కాలపరిమితి దాటిపోయినా ఆమె డబ్బు తీసుకోవడానికి రాలేదు. బ్యాంకు అధికారులు ఆ డిపాజిట్ డబ్బు చెక్కును ఆమె పేర పోస్టులో పంపగా, అది ఆమెకు అందక తిరిగి వచ్చింది. ఆ చెక్కును ఆఫీసర్ అధీనంలో భద్రపరిచారు. 1989లో శ్రీమతి వర్జవమ్మ తన డిపాజిట్ డబ్బుకై బ్యాంకు కురాగా రికార్డులు తనిఖీ చేయగా ఎప్పుడో డబ్బు తీసుకున్నట్లుంది. అధికారులు ఇంటర్నల్ ఎంక్వైరీ జరిపారు. అసమానంతో బ్యాంకు ఉద్యోగులు శ్రీరాముడు, మునీశ్వరాచారి, సంజీవప్రసాద్‌లను, పోలీసులు కస్టడీలోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. డబ్బును తస్కరించినవారు ఈ కేసుకు సంబంధించిన రికార్డులన్నీ కూడా లేకుండా చేశారని, ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్.ఐ శ్రీ గిరికుమార్ తెలిపారు. (కం)

హిమాయత్‌నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రికా ప్రతినిధులనుద్దేశించి బుధవారం ప్రసంగించిన టి.డి.పి. అధ్యక్షుడు, ప్రధాన ప్రతిపక్షనాయకుడు శ్రీ ఎన్.టి. రామారావు.

అసమ్మతి అసంభవం!

(1వ పేజీ తరువాయి)

ఆయన సూచించారు.

కమిటీల కమామీషు ఇదే!

శ్రీ ఎన్టీఆర్ ప్రకటించిన అడహాక్ కమిటీల జాబితా కొందరికి సంతృప్తి, కొందరికి అసంతృప్తిని కలిగించింది. కన్వీనర్ల, సభ్యుల నియామకం పాతపోకడల్లోనే జరిగిందని పార్టీ కార్యాలయాల్లో కొందరు కార్యకర్తలు విలేకరుల ముందు పైవేటుగా వాపోయారు.

ప్రకాశంజిల్లా కన్వీనర్‌గా పార్టీ అధినేత రెండవ అల్లుడు, మాజీమంత్రి శ్రీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఇదేవిధంగా గుంటూరుజిల్లా కన్వీనర్‌గా డాక్టర్ కోడెల శివప్రసాద్, తూ.గోదావరి జిల్లా కన్వీనర్ శ్రీ చిక్కాల రామచంద్రరావు, అనంతపురం జిల్లా కన్వీనర్‌గా శ్రీ జొన్నా సూర్యనారాయణ, రంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా సి. దేవేంద్రగౌడ్, అదిలాబాద్‌జిల్లా కన్వీనర్‌గా శ్రీ వేణుగోపాలాచారి, వరంగల్ జిల్లా కన్వీనర్‌గా శ్రీ కడియం శ్రీహరి, ఖమ్మంజిల్లా కన్వీనర్‌గా పి. కృష్ణప్రసాద్, కర్నూలు జిల్లా కన్వీనర్‌గా శ్రీ ఫరూక్‌ల నియామకంపట్ల వారు అసంతృప్తిని వ్యక్తం చేశారు.

తెలుగు మహిళ కన్వీనర్‌గా శ్రీమతి ప్రతిభాభారతి నియామకంపట్ల ఒక వర్గం అసంతృప్తిని వ్యక్తం చేసింది.

ఇదీ జాబితా!

శ్రీకాకుళంజిల్లా-శ్రీ గుండా అప్పల సూర్యనారాయణ. విజయనగరం జిల్లా-శ్రీ యెడ్ల రమణమూర్తి. విశాఖపట్నంజిల్లా-శ్రీ పి. అప్పల నర్సింహం. తూర్పుగోదావరిజిల్లా-శ్రీ చిక్కాల రామచంద్రరావు, ప. గోదావరిజిల్లా-శ్రీ కలిదిండి రామచంద్రరాజు, కృష్ణాజిల్లా-శ్రీ అంబటి బ్రాహ్మణయ్య, గుంటూరు జిల్లా-డా.కోడెల శివప్రసాద్, ప్రకాశం జిల్లా-డా. దగ్గుబాటి వెంకటేశ్వరరావు, చిత్తూరుజిల్లా-శ్రీ జి.వి. శ్రీనాథరెడ్డి, అనంతపురంజిల్లా-శ్రీ జొన్నా సూర్యనారాయణ, మహబూబ్‌నగర్‌జిల్లా-డి. గోపాల్‌రెడ్డి, రంగారెడ్డిజిల్లా-శ్రీ దేవేందర్‌గౌడ్, హైదరాబాద్-శ్రీ తీగల కృష్ణారెడ్డి, మెదక్‌జిల్లా-శ్రీ కరణం రామచంద్రరావు, నిజామాబాద్‌జిల్లా-శ్రీ ఎ. మహిపాల్‌రెడ్డి, ఆదిలాబాదుజిల్లా-శ్రీ వేణుగోపాలాచారి, కరీంనగర్ జిల్లా-శ్రీ గంధ్ర వెంకటేశ్వరరావు, వరంగల్ జిల్లా-శ్రీ కడియం శ్రీహరి, ఖమ్మంజిల్లా-శ్రీ పి. కృష్ణప్రసాద్, నెల్లూరుజిల్లా-శ్రీ ఆనం రామనారాయణరెడ్డి, నల్గొండజిల్లా-శ్రీ కె. సత్యనారాయణ్ గౌడ్, కడపజిల్లా కన్వీనర్‌ను తర్వాత ప్రకటిస్తారు. కర్నూలుజిల్లా-శ్రీ ఎన్. ఫరూక్. తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ రాష్ట్ర కన్వీనర్ శ్రీ ఇ. పెద్దిరెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కన్వీనర్-శ్రీ యడ్లపాటి వెంకట్రావు. తెలుగు మహిళ రాష్ట్ర కన్వీనర్-శ్రీమతి ప్రతిభాభారతి.

ఆదోని మునిసిపల్ కౌన్సిలర్ల నిరసన

ఆదోని, జూలై 4: ఆదోని వివిధ వార్డులలో ఏధిలైట్లు వెలగడంలేదని, పారిపోకర్యాలు సమకూర్చడంలో మున్సిపాలిటీ ఘోరంగా విఫలమైందని, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తమ నిరసన వ్యక్తం చేయుటకు మున్సిపల్ కౌన్సిలర్లు శుక్రవారం ఉదయం మునిసిపల్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద బైఠాయింపు చేసి మునిసిపల్ సిబ్బంది ఆఫీసులోకి వెళ్ళి పనులు చేయడానికి ఆటంకం కలిగించారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీలకు చెందిన కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ ధర్నా సుమారు 2 గంటలపాటు జరిగింది. ఆ తర్వాత సిబ్బందిని ఆఫీసులోకి వెళ్ళనిచ్చారు.

గత 3-4 నెలల నుంచి తన వార్డులో ఏధిలైట్లు లేవని తెల్పినా ఏధిలైట్లు వేయుటకు అధికారులు ఏ చర్యతీసుకోలేదని టి.డి.పి. కౌన్సిలరు శ్రీ అంజనేయులు ఆరోపించారు. కొందరు కౌన్సిలర్లు సిబ్బందిని బెదరించి, దబాయించి తమ పనులు చేసుకొంటున్నారని తాము దౌర్జన్యానికి దిగవలసిన పరిస్థితి ఏర్పడిందని కౌన్సిలర్లు శ్రీ విరూపాక్షి, శ్రీ శేషులు అన్నారు. అలా బెదరించినందున ఒక టి.డి.పి. కౌన్సిలర్, ఒక కాంగ్రెస్ కౌన్సిలర్‌కు కొన్ని ట్యూబు లైట్లు, బోకులు, ఫిక్చర్లు ఇవ్వడం జరిగిందని కౌన్సిలరు శ్రీ కాశన్న అన్నారు.

ప్రజల అవసరాలు తీర్చటంలో నిర్లక్ష్యం, అలసత్వం చూపుతున్న ఎలెక్ట్రికల్ సూపర్‌వైజరును సెలవు మీద వెళ్ళిపోవాలని కోరినట్లు మున్సిపల్ చైర్మన్ శ్రీ టి.దేవదాసు విలేకరులతో అన్నారు. సుమారు రు.80 వేల విలువైన ట్యూబులు తదితర విద్యుత్ పరికరాల సరవరాకు లమపరిశ్రమసంస్థకు ఆర్డర్ ఇచ్చినట్లు ఆయన అన్నారు. ఆ పరికరాలు రావడంలో ఆలస్యంకావచ్చునని, అత్యవసరమైన ట్యూబులైట్లు తదితరములు స్థానికంగా కొనుగోలుచేసి ఏధిలైట్లు వెలిగేలగ చేస్తూండగా జరుగుతుందని శ్రీ దేవదాస్ అన్నారు. పారిశ్రామిక ప్రాంతమైన అ

ఫైనల్స్‌చేరిన అర్జెంటీనా

నేపుల్స్, జూలై 4:

డిఫెండింగ్ చాంపియన్ అర్జెంటీనా జట్టు ఇటలీపై పెనాల్టీ షూటౌట్ ద్వారా నెగ్గి ప్రపంచకప్ ఫుట్‌బాల్ ఫైనల్స్‌లో చేరుకుంది. ప్రపంచ కప్ ప్రారంభంనుండి కూడ ఎన్నో ఎదురు దెబ్బలు తింటూ రెండవ రౌండ్‌లో ప్రవేశిస్తుందా? లేదా? అనుకున్న అర్జెంటీనా తన ఆధిక్యతను మరోసారి రుజువు చేసుకుంది. అర్జెంటీనా నాయకుడు ఫుట్‌బాల్ మాంత్రికుడిగా ప్రసిద్ధి పొందిన డిగోమారడోనా తన మహేంద్ర జాలాన్ని మరోసారి ఇటలీపై ప్రయోగించి విజయం సాధనలో భాగస్తుడుకాగా, అర్జెంటీనా గోల్‌కీపర్ విన్న జరిగిన పోటీకి ప్రధాన నాయకుడిగా నిలిచాడు. గోల్‌కీపర్ ఆసలు సత్తా ఏమిటో తేలే పెనాల్టీ షూటౌట్‌లో మొత్తం నాలుగు కిక్స్‌లో రెండింటిని అత్యద్భుతంగా అడ్డుకుని అర్జెంటీనా విజయాన్ని ఖరారు చేశాడు.

ఆట ప్రారంభం నుండి ఇరుజట్లు హోరాహోరీ పోరు ప్రారంభించాయి. ఒకరిగోల్‌పై ఒకరు దాడులపై ఎదురుదాడులు చేసుకుంటూ గోల్ చేద్దామని విశ్వప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నంలో ఇటలీ ఆటగాళ్ళు సఫలీకృతులయ్యారు. ఇటలీ స్టార్ ఆటగాడు స్కిలాసి అత్యద్భుతంగా గోల్‌చేసి ఇటలీకి 1-0 ఆధిక్యత అందించారు. ఆట 20వ నిముషంలో గియానిని అందించిన అద్భుతమైన పాస్‌ను వియాలీ అందుకుని తలతో అర్జెంటీనా గోల్‌లోకి పెట్టాడు. అయితే అర్జెంటీనా గోల్‌కీపర్ సెర్జియా దాన్ని అడ్డుకున్నాడు. బంతి తిరిగి బయటకు రాగానే స్కిలాసి దాన్ని అతి వేగంగా గోల్‌కీపర్ ప్రక్కనుండి గోల్‌కి పంపి 1-0 ఆధిక్యత సాధించాడు. ఇటలీ ఆటగాళ్ళందరూ అర్జెంటీనా గోల్‌వద్ద మోహరించి వుండడంతో స్కిలాసిని అడ్డుకోవడం అర్జెంటీనా ఆటగాళ్ళకు సాధ్యపడలేదు. 22వ నిముషంలో ఇటలీ ఆటగాడు డినిపోరీ మరో ప్రయత్నం చేశాడు. అయితే బంతి గురితప్పి గోల్ ప్రక్కనుండి దూసుకుపోయింది. 1-0 ఆధిక్యత సంపాదించిన ఇటలీ జట్టు ఆట ద్వితీయార్థంలో కొంత అలసుగా ఆడింది.

అదే ఇటలీ జట్టు పరాజయానికి కారణమయింది. అప్పటివరకు మంచి ఊపులో అర్జెంటీనా గోల్‌పై దాడిచేసిన ఇటలీ

కనిగియా

గోల్ సాధించిన తరువాత కేవలం మిడ్ ఫీల్డ్ డిఫెన్స్‌పై దృష్టి నిలిపింది. అదే అవకాశంగా అర్జెంటీనా - తమ ప్రతాపాన్ని ప్రదర్శించి గోల్ సాధించి 1-1తో స్కోర్ సమం చేసింది. 64వ నిముషంలో కనిగియా అర్జెంటీనా గోల్ సాధించాడు.

లెఫ్ట్‌సైడ్‌నుండి మారడోనా అందించిన చక్కనిబంతిని జారిమోబల్టాకో దియో, గోల్‌పోస్ట్‌వద్ద వున్న కనిగియాకి అందించడంతో కనిగియా మంచి హెడర్‌లో అతిసైపుణ్యంగా గోల్‌సాధించి ఇటలీ ఆధిక్యతకు అడ్డుకట్టవేశాడు. ఈ పోటీలలో ఇంతవరకు ప్రత్యర్థులకు గోల్ ఇవ్వని ఇటలీ గోల్‌కీపర్ జంగాను తప్పించి మొట్టమొదటిసారిగా కనిగియా గోల్‌సాధించాడు.

ఆట నిర్ణీత సమయానికి ఇరుజట్లు మరో గోల్ చేయలేకపోవడంతో పోటీని మరో అర్థగంటసేపు పొడిగించారు ఎక్స్‌ట్రా టైమ్ ప్రారంభంకాగానే అర్జెంటీనా ఆటగాడు రికార్డోగస్టిని రిఫరీ మైదానం నుండి బయటకు పంపడంతో అర్జెంటీనా కేవలం 10 మంది ఆటగాళ్ళతోనే ఆడవలసివచ్చింది. అయినప్పటికీ ఇటలీ అర్జెంటీనాపై గోల్ చేయలేకపోయింది. ఇరుజట్లు ఎంతో పోరాడినా ఫలితం లేకపోయింది. ఎక్స్‌ట్రాటైం కూడా గోల్ లేకుండా ముగియడంతో పెనాల్టీ షూటౌట్‌ద్వారా విజేతాన్ని నిర్ణయించవలసివచ్చింది.

ముందుగా ఇటలీ ఆటగాడు బారెసి గోల్ సాధించాడు. అర్జెంటీనా కూడ తమ అవకాశాన్ని వినియోగించుకుంది. బాగియా ఇటలీకి రెండవ గోల్ చేశాడు. అర్జెంటీనా కూడా తమ రెండవ గోల్ చేసి 2-2తో స్కోరు సమం చేసింది. అయితే ఆపరైన రనెవ్వరు పుట్టం ఇటలీ నాల్గవ పెనాల్టీ నుండి ప్రారంభమయింది. రాబర్టో డొనాడోనీ కొట్టిన పెనాల్టీని అర్జెంటీనా గోల్‌కీపర్ సెర్జియో తన ఎడమవైపుకు అత్యద్భుతంగా పడిపోయి అడ్డుకోవడంతో ఇటలీ తన నాల్గవ అవకాశాన్ని పోగొట్టుకుంది. అయితే అర్జెంటీనా నాయకుడు మారడోనా యుగోస్లావియాపై విఫలమైనట్లు కాకుండా తన కిక్‌ను సునాయాసంగా గోల్‌గా మార్చడంతో అర్జెంటీనాకు 4-3 ఆధిక్యత వచ్చింది. తరువాత ఇటలీ ఆటగాడు ఆల్డ్‌సెరెనా కొట్టిన పెనాల్టికిక్‌ను కూడా అర్జెంటీనా గోల్‌కీపర్ సెర్జియో అతిలాఘవంగా ఆపడంతో అర్జెంటీనా 4-3 స్కోరుతో గెలుపొందింది. అర్జెంటీనా తన చివరిపోటీలో పశ్చిమజర్మనీని, ఇంగ్లండ్ పోటీ విజేతతో తలపడుతుంది.

ఇటలీ ఆటగాడు స్కిలాసికి ఇది ఈ పోటీలలో ఐదవగోల్. దాంతో అతను చెకొస్లవేకియా ఆటగాడు థామస్‌స్కుర్లితో సమానంగా 5 గోల్స్ సాధించిన వాడయ్యాడు.

కాగా ఇటలీగోల్‌కీపర్ వాల్టర్ జెంగా రికార్డ్ స్థాయిలో బంతిని అడ్డుకుని చరిత్ర తెల్కాడు. అయితే ఈ టోర్నమెంటులో ఇంతవరకు ఎవరికీ గోల్ ఇవ్వని జెంగా అర్జెంటీనాకు లొంగిపోయాడు.

కాగా అర్జెంటీనా ఆటగాడు కనిగియాకు రిఫరీ రెండవ పసుపువచ్చ కార్డు చూపించడంతో కనిగియా ఫైనల్ పోటీలో ఆడే అవకాశం. కోల్పోయాడు.

మాంత్రికుడు మారడోనా

"ఈ విజయం మాకెంతో అవసరం. ఎందుకంటే ఈ పోటీలో మేము ఎంతో బాగా ఆడాం" అని అర్జెంటీనా జట్టు కోచ్ బిలార్డ్ పేర్కొన్నాడు.

అర్జెంటీనా నాయకుడు మారడోనా ఇటలీ జట్టు అత్యద్భుతమైన ఆట ప్రదర్శించిందని వ్యాఖ్యానించాడు. "వారు తమ సర్వశక్తులు దారపోసి ఆడారు" అని మారడోనా అన్నాడు.

నపోలిలోని శాన్‌పాలో స్టేడియంలో జరిగిన ఈ కీలకమైన, ఉత్కంఠభరితమైన పోటీకి దాదాపుగా 66,000 మంది అభిమానులు హాజరయ్యారు.

తడిసినధాన్యం తీసుకోని ఎఫ్.సి.ఐ ?

హనుమాన్‌జంక్షన్, జూలై 4: (వార్త): తుఫాన్ ప్రాంతాల్లో తడి ధాన్యాన్ని భారత ఆహార సంస్థగా కొనుగోలు చేయక, రైతులను ఇక్కట్లకు ఇబ్బందులకు గురిచేస్తోందని పలువురు అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గత 20 రోజుల క్రితమే హనుమాన్ జంక్షన్ ఎఫ్.సి.ఐ.కి ధాన్యం చేర్చారు. ప్రస్తుతం ఇక్కడ గిడ్డంగిలో వున్న ధాన్యాన్ని ఎగుమతి చేసి తరువాత గిడ్డంగి ఇళ్ళకు తీసుకువెళ్ళమంటున్నారని దీనివల్ల రైతు అనేక ఇబ్బందులకు గురికావలసివస్తుందని పలువురు రైతులు ఆరోపించారు.

ఎఫ్.సి.ఐ. ఆవరణలో వివిధ గ్రామాలకు చెందిన ఎడ్లబండ్ల బస్తాల ధాన్యం ఎండకు ఎండి, వానకు తడిసి రంగు మారిపోతుందని, దీంతో రైతుకి గిట్టుబాటు ధర వచ్చే అవకాశం ఉండదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఎఫ్.సి.ఐ. నిబంధనల ప్రకారం ధాన్యం పట్టే సంచులు ప్రభుత్వంవారే

అన్నదాతల అవస్థలు

సరఫరా చేయవలసివుండగా, రైతులే సంచులు కొనుగోలు చేసి, ధాన్యాన్ని ఎఫ్.సి.ఐ.కి తరలించామని రైతులు తెలిపారు.

ఎఫ్.సి.ఐ. అధికారులు సత్వరమే ధాన్యం విషయంలో శ్రద్ధ తీసుకోవాలని బాపులపాడు మండల తెలుగు యువత అధ్యక్షులు శ్రీ గోగినేని శివరామకృష్ణ ఒక ప్రకటనలో కోరారు.

ఈ విషయం కలెక్టరుకి పిర్యాదు చేయనున్నట్లు శ్రీ పిన్నమనేని వేణుగోపాలరావు, శ్రీ మంకర వెంకటేశ్వరరావు ఇంకా మండలంలోని పలువురు రైతులు తెలిపారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే రైతులను ఆర్థికంగా ఆదుకోవాలి లేదా ఎఫ్.సి.ఐ. గోడౌన్ వద్ద అమరణ నిరాహారదీక్ష చేస్తామని పలువురు రైతులు తెలిపారు.

ధర్నాతో విజయంసాధించిన మహిళలు

రామగుండం, జూలై 4: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని గోదావరిఖని వన్‌టౌన్ పోలీసుస్టేషన్ ముందు ధర్నాచేసి తమ డిమాండును సాధించుకున్న నారీమణుల ఉదంతం ఒకటి ఇటీవల జరిగింది.

గోదావరిఖనిలోని రాంనగర్ ఏరియాలో నివసిస్తున్న శ్రీనివాస్ అనే యువకుణ్ణి ఇటీవల ఇంటిలిజెన్స్ డిపార్టుమెంటు హెడ్ కానిస్టేబుల్ శ్రీ విద్యాసాగరరావు అరెస్టుచేసి లాకప్‌లో చిత్రహింసలు పెడుతుండగా, ఈ విషయం తెలిసిన దాదాపు 150 మంది మహిళలు ముంగళవారం అర్ధరాత్రి నుండి బుధవారం ఉదయం వరకు పోలీసుస్టేషన్ ముందు ధర్నాచేస్తూ శ్రీనివాస్‌ను విడుదల చేయాలని డిమాండుచేశారు. అయినా పోలీసులలో చలనం లేకపోయే సరికి ఉదయం ఎస్.ఐ. జీపుకు అడ్డంగా మహిళలు పడుకోవడంతో పోలీసులు దిగివచ్చి శ్రీనివాస్‌ను విడిచిపెట్టినట్లు తెలిసింది.

పోలీసుస్టేషన్ ముందు ధర్నాచేసి డిమాండును సాధించిన మహిళలను స్థానికులు ప్రశంసిస్తున్నారు.

శ్యామలచావులో 'మిస్టరీ'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూలై 4: ఇక్కడ పాతబస్తీలోని విన్నకోటవారివీధిలో నివసించే విప్పంతెట్టి శ్యామలకుమారి (23) అనే ఆమె అనుమానాస్పదస్థితిలో మృతి చెందింది.

ఈమె భర్త మధుసూధనరావుకు ఔషధ వ్యాపారం వుంది.

శ్యామలకుమారి సోమవారం రాత్రి స్నానాలగదిలో ఉరిపోసుకొని వున్న స్థితిలో కనుగొనబడింది.

ఆమె తండ్రి పేర్ల భీమారావుకు కబురు తెలిపి వచ్చిచూసేసరికి ఆ స్థితిలో వుండగా ప్రాణం ఉన్నదన్న ఆశతో ఉరి నుంచి తొలగించి అక్కడ ఓ ప్రైవేటు వైద్యునికి చూపించారు. ఆ తరువాత అమెరికన్ ఆస్పత్రికి తీసుకొని వెళ్లారు. ఆస్పత్రికి వెళ్లేసరికే ప్రాణాలు పోయాయి. ఆ విషయం ధృవీకరించుకొని తిరిగి శవాన్ని ఇంటికి తీసుకొని వచ్చి సంఘటన జరిగిన ఇంటిని చూపి వెళ్లారు.

ఒకటవ టౌన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రాజు దర్యాప్తు చేస్తున్నారు.

శ్యామల తండ్రికి వస్త్రవ్యాపారం వుంది.

ట్యూషన్‌లో పరిచయమైన మధుసూధనరావును ఆమె ప్రేమించి, ఏడాదిపాటు పేచివుండి, చివరకు తల్లితండ్రులను ఒప్పించి నాలుగేళ్లక్రితం వివాహం

ప్రేమవివాహంలో అర్థంతర ముగింపు

చేసుకొన్నది.

మూడేళ్ల కూతురు, ఏడాది కుమారుడు ఉన్నారు.

శ్యామల మామ శ్రీ రామచంద్రమూర్తి కొద్ది మాసాల క్రితమే చనిపోయారు. భర్త, అత్త, పిల్లలతో ఆమె వుంటున్నది.

శ్యామల తండ్రి సూర్యారావు పేటలో వుంటున్నారు. ఆమె ఒక్కర్తే కుమార్తె, నలుగురు కుమారులు వున్నారు. కారణం స్పష్టంగా తెలియకపోయినా కొద్దిరోజులుగా శ్యామలకు భర్తకు పడటం లేదని ఆమె సోదరుడు శ్యామ్‌కృష్ణ చెప్పారు.

రాత్రి శ్యామల భర్త ఫోన్‌చేసి ఆమెతో వేగలేకపోతున్నానని అంటూ చిత్తం వచ్చినట్లు మాట్లాడాడని, వచ్చి సర్దుబాటు చేస్తామని చెప్పామని, తీరా తన తండ్రి వచ్చిచూసే సరికే ఆమె ఉరికి వ్రేలాడుతున్నదని శ్యామ్‌కృష్ణ చెప్పారు.

స్నానాల గది ఎత్తు అట్టేలేదని, కాళ్లు కూడా క్రిందకు వ్రేలాడకుండా సగం కూర్చున్న స్థితిలో వున్నదని ఆయన చెప్పారు.

తన సోదరి పుట్టింటికి వచ్చి వెడుతున్నా, మధుసూధనరావు మాత్రం కొద్దిమాసాలుగా తమ ఇంటికి రావడం లేదని, ఏవో మర్యాదలు చాలలేదని కినిసి వున్నాడని శ్యామ్‌కృష్ణ చెప్పారు.

ప్రేమించి వివాహమాడిన తన సోదరి తన ఇబ్బందులను పైకి చెప్పుకొనలేకపోయి వుంటుందని ఆయన అన్నారు.

ఆమె ఆత్మహత్య చేసుకొన్నా, లేక వేరే విధంగా జరిగినా, స్పష్టమైన కారణాలు కన్పించడంలేదని ఆయన అన్నారు.

తాను రాత్రి బయటకు వెళ్లి వచ్చేసరికే ఈ ఘోరం జరిగిపోయిందని భర్త మధూసూధనరావు పోలీసులకు తెలియచేసాడు. దర్యాప్తు కొనసాగుతోంది.

టి.వి.
5-7-1990
గురువారం

ఉ.	6.00	ఉన్నతవిద్యా కార్యక్రమాలు
	7.00	ఉదయంప్రసారాలు
	9.00	టెలిస్కూల్
మ.	12.00	ఉన్నతవిద్యా కార్యక్రమాలు
	1.00	మధ్యాహ్నప్రసారాలు
సా.	5.30	ఎ.వి.కృష్ణారావు-గాత్రసంగీతం
	6.00	యువజనకార్యక్రమం
	6.30	కుటుంబసంక్షేమ కార్యక్రమంలో 'నవజీవనరాగం'-నాటిక
	6.45	వ్యవసాయదారుల కార్యక్రమం
	7.00	పరమానందయ్య శిష్యులకథ-సీరియల్
రా.	7.30	వార్తలు
	7.45	చర్చాకార్యక్రమం
	8:05	అంజుమన్-ఉర్దూకార్యక్రమాలు

జాతీయకార్యక్రమాలు

	8.40	సమాచార్
	9.00	గునిరామ్-సీరియల్
	9.30	ఇంగ్లీషువార్తలు
	9.50	జానకిజానూస్-సీరియల్
	10.20	వరల్డ్‌కప్‌ఫుట్‌బాల్ హైలైట్స్
	10.50	వరల్డ్‌కప్‌ఫుట్‌బాల్ సైడ్‌లైట్స్

ఆకాశవాణి
5-7-90
గురువారం

హైదరాబాద్ "ఎ"

ఉ.	5.55	వందేమాతరం, మంగళధ్వని, దేశభక్తి గేయం
	6.10	భక్తిరంజని
	6.30	వేదవాణం
	7.15	ఉదయతరంగిణి
	7.30	వింబుల్డన్ టెన్నిస్ విశేషాలు
	2.10	ఉన్నతపాఠశాలలకు ఇంగ్లీషుకార్యక్రమాలు
	2.30	ప్రాథమికపాఠశాలలకు తెలుగుకార్యక్రమాలు
సా.	5.30	జానపదగేయాలు
రా.	9.30	ప్రాంతీయసంగీత సమ్మేళనం
	11.10	వాతావరణసూచన

హైదరాబాద్ "బి"

ఉ.	6.30	వందేమాతరం, మంగళధ్వని
సా.	5.30	ఉర్దూకార్యక్రమాలు
	6.15	పాశ్చాత్యసంగీతం
రా.	9.30	రైల్వేసమాచారం, హమారంగ్-ఉర్దూ కార్యక్రమాలు
	10.30	వాతావరణసూచన

దినఫలం

గురువారం
5-7-1990
గంటల పంచాంగం

శ్రీ ప్రమోదనామ సం. ఆషాఢ మాసం, శు. త్రయోదశి: గురువారం.

1990 సంవత్సరం జూలై 5, గురువారం. గురు: శు. త్రయోదశి: రా. 3-30, అనూ: ప. 9-02, వర్జ్యం : ప. 3-16 మొదలు 5-03 వరకు.

1990 సంవత్సరం జూలై 6, శుక్రవారం. శుక్ర: శు. చతుర్దశి: తె. 5-22, జ్యేష్ఠ: ప. 11-43, వర్జ్యం : రా. 8-30 మొదలు 10-15 వరకు.

మేషం : విశిష్ట వస్తువులు సేకరించగలరు. దూరప్రాంతాలకు వెళ్లగలరు, ఆదాయమందు అభివృద్ధికరమైన మార్పు రానున్నది, కార్యసిద్ధి.

వృషభం : సజ్జన సాంగత్యం. పంపిణీదారులకు మేలు. చిలిపి కయ్యాలు రావచ్చు, జాగ్రత్త వహించండి. అన్ని రంగాలవారికీ అనుకూలమే.

మిధునం : బహుదూరప్రాంతాలకో, విదేశాలకో, వెళ్లవలసిన అగత్యం ఏర్పడుతుంది. వృత్తియందు పెంపు చెప్పవచ్చు. నూతనోత్సాహ జనకం. దిన మంతా మేలుగానే ఉంటుంది.

కర్కాటకం : ఆదాయమందు లోపంరాదు. అపూర్వ వస్తు సంగ్రహణం. నూతన వ్యాపారం చేపట్టాలనే ఆకాంక్ష కొందరకు, రాజకీయంగా అభివృద్ధి, ఆరోగ్యం మెరుగే.

సింహం : కుటుంబానందం, 'మఘ' నక్షత్ర జాతకులకు మరీ బాగుంటుంది. సభామర్యాద, బంధుమిత్ర సమాగమం, అపూర్వ వస్తుసేకరణ.

కన్య : వ్యవహారిత్యా మేలు, బంధుమిత్ర సమాగమం. ఆరోగ్యవృద్ధి, నూతన వ్యక్తుల పరిచయం. సభామర్యాద, ఆరోగ్యవృద్ధి.

తుల : చాలకాలంగా యిల్లువదలి నవారు హటాత్తుగా యిల్లు చేరగలరు. వృత్తియందు వికాసమున్నది. అయిన వారి సంబంధాన్ని గూర్చి చర్చలు.

వృశ్చికం : ఇంటా బయటా హాయిగా ఉంటుంది. ఏ పనికి దిగినా సుకరంగా సాగుతుంది. వృత్తియందు అనుకూలత యున్నది. ఆరోగ్యవృద్ధి.

ధనుస్సు : సాటివారితో పోటీ రానున్నది. వృత్తియందు ఒడిదుడుకులు రానున్నవి. సజ్జన సాంగత్యమున్నది. అభిమానించే వారున్నారు. ఆదాయమున్నది.

మకరం : ధనలోపం రాదుగాని అధికంగా వ్యయించవలసిన అగత్యమున్నది. సభామర్యాద యున్నది. ఉత్తముల సాంగత్యమున్నది. 'రాహు'గ్రహం తగాదాలకు దించకపోడు.

కుంభం : దావా తగాదాలుంటే బహు జాగ్రత్తగా, సామరస్యంగా సర్దుబాటు చేసికోవాలి. ధనలోపంలేదు. ప్రసిద్ధులతో పరిచయం ఏర్పడనున్నది, తద్వారా అనుకూలత యున్నది. గ్రహించాలి.

మీనం : విద్యా వినయ సంపన్నుల స్నేహమున్నది. తద్వారా అనుకూలం, రాజకీయవాదులకు మేలైనదినం. అపూర్వవస్తు సేకరణకు అస్కారమున్నది. చలనచిత్రరంగాన కొందరకు మేలున్నది.

-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

టెన్నిస్‌లో మార్టినా రికార్డు

వింబుల్డన్, జూలై 4:

ప్రపంచ టెన్నిస్‌లో అగ్రశ్రేణి క్రీడాకారిణిగా ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న అమెరికా ఆటగత్తె మార్టినా నవ్రతిలోవా, క్వార్టర్ ఫైనల్ వింబుల్డన్ పోటీలో 7వ ర్యాంక్ క్రీడాకారిణి కాథరీనా మరీవాపై 6-1, 6-1 స్కోరుతో గెలుపొంది 13వ సారి వరుసగా వింబుల్డన్ సింగిల్స్ పోటీల సెమీ ఫైనల్స్‌లో ప్రవేశించింది. కాగా ఇది నవ్రతిలోవాకు తొంభై ఏడవ సింగిల్స్ గెలుపు. వింబుల్డన్ చరిత్రలో ఎవిమిది సార్లు గెలుపొంది హెలెన్ విల్స్ మూడీ వెలకొల్పిన రికార్డును సమానం చేసిన నవ్రతిలోవా తన తొమ్మిదవ వింబుల్డన్ విజయానికి ఇంక కేవలం రెండు పోటీలలో గెలుపొందవలసివుంది.

వింబుల్డన్ సింగిల్స్, డబుల్స్ పోటీలలో ఆమె ఇంకొక నాలుగు సార్లు గెలుపొందితే వింబుల్డన్‌లో 20 టైటిల్స్ సాధించిన బిల్లీ జీన్ కింగ్‌తో సమానమవుతుంది. మార్గరెటా స్మిత్ సాధించిన మొత్తం 62 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్‌కు నవ్రతిలోవా కేవలం 10 విజయాలు వెనుకబడివుంది.

మొత్తం నవ్రతిలోవా ఆడిన 18 వింబుల్డన్ పోటీలలోనూ 97 మ్యాచ్‌లు గెలిచి, కేవలం 9 సార్లు మాత్రమే ఓటమి చవిచూసింది. ఎరుదు రిటైరయిన మరో అమెరికా టాప్‌ర్యాంక్ క్రీడా కారిణి క్రిస్ ఎవర్ట్, బెట్టీ జీన్‌కింగ్‌లు 96-10, 95-15 నిష్పత్తిలో వున్నారు.

తన రికార్డు గురించి మాట్లాడుతూ నవ్రతిలోవా తాను టెన్నిస్ నుండి ఇప్పట్లో వైదొలగనని పేర్కొంది. "మనం ఎంతో కాలం ఆడుతూవుంటే అన్ని రికార్డులు స్థాపించగలం" అని ఆమె పేర్కొంది.

1990 వింబుల్డన్ పోటీలలో సెమీస్ చేరిన నవ్రతిలోవా ఇంత వరకు ప్రత్యర్థులకు ఒక్కమ్యాచ్‌కూడా చేజార్చుకోలేదు. కాథరీనా మరీవాపై ఆమె కేవలం 47 నిముషాలలో 6-1, 6-1 స్కోరుతో వరుససెట్లలో గెలుపొందింది.

సైన్సుగ్రూపులకు రద్దీ: ఆర్ట్సు,కామర్సుసీట్లు ఖాళీ

ఆదోని, జూలై 4:

ఆదోని ఆర్ట్సు-సైన్సుకాలేజీలో ఈ సంవత్సరం కామర్సు సబ్జక్టులకు అంతగా డిమాండులేదని, ఇంటర్మీడియేటు సైన్సు, లెక్కలగ్రూపులకు విపరీతమైన అప్లికేషన్లు వచ్చాయని కాలేజి ప్రిన్సిపాలు శ్రీ కమలనాథ్ వంకట్ విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. సైన్సుగ్రూపులో సీటులేని వారు కామర్సులో చేరడం జరుగుతోందని ఆయన అన్నారు. ప్రతిభ, రిజర్వేషన్లు ఖచ్చితంగా పాటించడం జరుగుతుందని ఆయన అన్నారు.

ఇంటర్మీడియేటు యం.పి.సి. (ఇంగ్లీషు మీడియం) లో 80 సీట్లకు 270 దరఖాస్తులు, 40 సీట్లు గల తెలుగుమీడియంకు 245 దరఖాస్తులు, బై.పి. సి. ఇంగ్లీషు మీడియంలో 80 సీట్లకు 160 అప్లికేషన్లు, తెలుగుమీడియం 40 సీట్లకు 216 అప్లికేషన్లు, సి. గ్రూపు హెచ్.ఇ.సి. ఇంగ్లీషుమీడియం 80 సీట్లకు 64 దరఖాస్తులు, తెలుగుమీడియం 80 సీట్లకు 339 అప్లికేషను, డి. గ్రూపు యం.ఇ.సి. ఇంగ్లీషుమీడియం 40 సీట్లకు 174 అప్లికేషన్లు, తెలుగుమీడియం 80 సీట్లకు 285 దరఖాస్తులు వచ్చాయని, ఆర్ట్సుగ్రూపుకు గిరాకీలేదని, కామర్సు మరికొన్ని సీట్లు పెంచే అవకాశముందని ప్రిన్సిపాలు శ్రీ వంకట్ అన్నారు.

బి.యస్.సి. డిగ్రీ యం.పి.సి. తెలుగుమీడియం 36 సీట్లకు 158 అప్లికేషన్లు, బి.జడ్.సి. 36 సీట్లకు 79 అప్లికేషన్లు, జడ్.పి.సి. 24 సీట్లకు 59 అప్లికేషన్లు, కంప్యూటర్ సైన్సు 30 సీట్లకు 95 దరఖాస్తులు వచ్చాయని శ్రీ వంకట్ తెలిపారు. బి.ఎ., యం.ఇ.యస్. 40 సీట్లకు 62 దరఖాస్తులు, హెచ్.ఇ.సి. తెలుగుమీడియం 40 సీట్లకు 124 దరఖాస్తులు, ఇంగ్లీషుమీడియం 40 సీట్లకు 36 దరఖాస్తులు, హెచ్.పి.టి. తెలుగుమీడియం 20 సీట్లకు 24 దరఖాస్తులు, బికాం ఇంగ్లీషుమీడియం 80 సీట్లకు 76 దరఖాస్తులు, తెలుగుమీడియం 80 సీట్లకు 74 అప్లికేషన్లు వచ్చాయని శ్రీ వంకట్ తెలిపారు.

ఈ సంవత్సరం యం.ఇ.యస్. ఇంగ్లీషు మీడియం 40 కనిసీట్లతో కోర్సు ప్రారంభించడం జరుగుతుందని, ఇంత వరకు 30 అప్లికేషనులు వచ్చాయని ప్రభుత్వ సమ్మతిరావల్సి ఉందని కాలేజి కరస్పాండెంటు- సెక్రటరీ శ్రీ యస్. శ్రీనివాసరెడ్డి తెలిపారు. బి.యస్.సి. (ఎలెక్ట్రానిక్సు) కోర్సు ఈ సంవత్సరం ప్రారంభంకాబడవచ్చునని, ఇన్‌స్పెక్షన్ కమిషన్ త్వరలో రామన్నపేట కాలేజి యాజమాన్యానికి చెందిన డా. రాజగోపాలరెడ్డి తెలిపారు.

అడ్మిషన్లకు నామ డొనేషన్లు వసూలు చేయడంలేదని కాలేజి కమిటీ కరస్పాండెంటు శ్రీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. కాలేజీలో కొన్ని కోర్సులు ఎయిడెడ్, మరికొన్ని కోర్సులు హెచ్.పి.టి., కంప్యూటర్‌సైన్సు, యం.ఇ.సి. (ఇంగ్లీషుమీడియం), ఇంటర్మీడియేటు యం.ఇ.యస్. ఎయిడెడ్ కావని, అందుకు సంబంధించిన జీతభత్తములు యాజమాన్యం భరిస్తున్నట్లు కరస్పాండెంటు శ్రీ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

సైన్సు లాబ్‌లో సౌకర్యాలు సంతృప్తిగా ఉన్నాయని, జనరేటరు వెలకొల్పినట్లు శ్రీ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ఖాళీలను ప్రభుత్వం భర్తీ చేయలేదని, 7మంది పార్ట్‌టైం లెక్చరర్లు ఉన్నారని ఆయన అన్నారు. తెలుగు హిందీ, బాటనీ, లెక్కలు, పొలిటికల్ సైన్సు, పీజిక్సులో ఇద్దరు లెక్చరర్లు అవసరమని అన్నారు. అకామడేషన్ చాలినంత ఉందని, 3 రూంలు రు. 2 లక్షల వ్యయంతో పైకప్పు వేయడం జరుగుతోందన్నారు. కంప్యూటర్‌కోర్సుకు 5 పర్సనల్ కంప్యూటర్సు ఉన్నాయని మరో 5-6 కంప్యూటర్లు రు.1.5 లక్షలతో తెప్పించడం జరుగుతుందని, కంప్యూటర్సు ఉన్న గదిని ఏర్ కండిషనుగా మార్చడం జరిగిందన్నారు.

ఇంటర్మీడియేటులో 36 సీట్లు గవర్నింగ్ బాడీ సభ్యులకు, డిగ్రీలో 10 శాతం యాజమాన్యం కోటా ఉందని ఆయన అన్నారు.

గత సంవత్సరం వలె ఈ సంవత్సరం కూడా విద్యార్థుల యూనియన్ ఎన్నికలు ఉండవని కాలేజి కరస్పాండెంటు-కార్యదర్శి శ్రీ యస్.సి. శ్రీనివాసరెడ్డి చెప్పారు. (కం)

కావలెను

ఆంధ్రపత్రిక ప్రచురణలు వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు యీ దిగువ కేంద్రములలో న్యూస్ వెండర్లు కావలెను.

వరంగల్ జిల్లా

కాజీపేట, మహబూబాబాద్, డోర్నకల్, నర్సంపేట, గూడూరు, జనగాం, పర్వతగిరి

సర్క్యులేషను ప్రమోషను

భారతదేశ జనాభా లెక్కలు - 1991

ఇండ్ల జాబితా పని

1990

1991 జనాభా లెక్కల కొరకు ప్రారంభిక పని



- జనాభా లెక్కల కోసం సెన్సస్ ఎన్యూమరేటర్ మీ ఇంటిని సందర్శిస్తారు.
- మీ ఇంటిపైన ఒక నెంబరును వారు వేయవచ్చు.
- మీకు, మీ ఇంటికి, మీ కుటుంబానికి సంబంధించిన కొన్ని ప్రశ్నలను వారు మిమ్మల్ని అడుగుతారు.
- ఇండ్ల జాబితాతో బాటుగా జరపబడే మరొక ముఖ్యమైన పని. ఆర్థిక సంబంధిత లెక్కల సేకరణ.
- స్వస్థలము లేని వాటితో కలుపుకొని వ్యాపార సంస్థలు, దేశ ఆర్థిక వ్యవస్థకు అవి ఇస్తున్న తోడ్పాటునకు సంబంధించిన సమాచారాన్ని సెన్సస్ ఎన్యూమరేటరు సేకరిస్తారు.

వీటికి మీ సహకారాన్ని కోరుతున్నాము

- మీ ఇంటి తలుపు/గోడపైన సెన్సస్ ఎన్యూమరేటరు వేసిన ఇంటి నంబరును మార్చకండి. చెరపకండి. తుడిచి వేయకండి. సరైన పూర్తి సమాచారాన్ని ఇవ్వండి. మీ సంక్షేమం కొరకు ప్రణాళికలను తయారు చేయడానికి ఇది అవసరం.
- మీ నుండి సేకరించిన సమాచారం రహస్యంగా ఉంచబడుతుంది.

ప్రజలకు ప్రణాళికా వేత్తలకు మధ్య జనాభా లెక్కలు ఒక ముఖ్యమైన బంధం

సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా

davp 90/10

ao Estates Ltd; by Vamaraju Chakrapani; at the AndhraPatrika Press, 1-2-365/5, Gagannahal, Domalguda, Hyderabad-500029.Editor: C. V. Rajagopalarao(Hyderabad) Phones: Business: 68092: Editorial: 68037.